జన రాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి- 6 సంచిక - 20 పక్షపత్రిక అక్టోబర్ 16-31, 2015



## పోలీసు సంస్కరణలతోనే ప్రజలకు భద్రత



పుణ్యగిరి కళాశాలలో ప్రసంగిస్తున్న లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాష్‌నారాయణ

# కులమతాల గోడలు కూలితేనే దేశానికి మనుగడ: జేపీ

**ఎస్.కోట:** కులమతాలు లేని సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని యువతకు లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని పుణ్యగిరి విద్యాసంస్థలకు చెందిన కళాశాల ఆడిటోరియంలో 'యువత - దేశభవిష్యత్తు' అంశంపై జేపీ మాట్లాడారు. మీలో ఎంతమంది కులాంతర వివాహాలు చేసుకోవటానికి సిద్ధంగా ఉన్నారో తెలపాలని విద్యార్థినీ విద్యార్థులను ప్రశ్నించారు. ఇందుకు సిద్ధంగా ఉన్నవారు చేతులు ఎత్తాలని కోరారు. కొంతమంది విద్యార్థుల నుంచి స్పందన కనిపించడంతో.. విద్యార్థి దశ నుంచే సమాజ సేవకు అంకురార్పణ పడాలన్నారు. కులం, మతం పట్టింపుతో చాలామంది తల్లితండ్రులు వాళ్ళ పిల్లలకు ఇష్టంలేని పెళ్ళిళ్ళు చేస్తున్నారన్నారు. పాలకులు కూడా కులమతాల పాలనకే విలువనిస్తున్నారని వాపోయారు. ఇటువంటి పెడధోరణులు సమాజానికి ద్రోహం చేయటమే అన్నారు. అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో ఏటా పెళ్ళిళ్ళ ఆర్భాటం కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. వివాహాలకై భేషజాలకు పోయి అనవసరంగా ఖర్చు చేస్తున్న డబ్బుతో దేశంలో అనేకమంది యువతకు ఉపాధి అవకాశాల్ని కల్పించవచ్చన్నారు. అభివృద్ధి చెందిన దేశాలైన బ్రిటన్, అమెరికాలలో పెళ్ళికి వంద మంది అతిథులు వస్తే గొప్పగా భావిస్తారని, అదే మన దేశంలో 500 ల మంది బంధుమిత్రులు వచ్చినా తక్కువే అని చిన్నచూపు చూసే సంస్కృతి ఉందన్నారు. 'కులాల గోడలు కూలితేనే దేశం బ్రతుకుతుంది. ఇతరులను ఇబ్బంది పెట్టకుండా ఆత్మగౌరవంతో బతికేలా చేసేదే విద్య' అని జేపీ అన్నారు. దేశ జనాభాలో ఏభై శాతానికి పైగా యువత ఉన్న దేశం భారత్ మాత్రమే అన్నారు. యువత సమగ్రాభివృద్ధి గురించి ఆలోచించకుండా తన ప్రయాణాలకు రూ.100 కోట్లకు పైగా ఖర్చు చేసిన ఎ.పి. ముఖ్యమంత్రిని ఏమనాలో అర్థం కావటం లేదన్నారు. ఎన్నికల కోసం కోట్లు ఖర్చు చేసి, అవి దండుకోవట ానికి, భూములు, నదులు, గనులు, ఇసుక ఇలా అన్నీ దోచుకుంటున్నారన్నారు. అనంతరం విద్యార్థులకు మాజీ రాష్ట్రపతి డా॥ ఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్ర పుస్తకాలను జేపీ పంపిణీ చేశారు.

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక అక్టోబర్ 16-31, 2015

సంపుటి - 6 సంచిక - 20

## లోపలి పేజీల్లో...


గురువులూ, విజ్ఞత గల నేతలూ.................................. 5

కల్బుర్గి హంతకులకు................................................ 6

భయానకమైన రాజకీయ మలుపు............................. 7

కోట్లు పెట్టి ఓట్లు కొంటుంటే...................................... 10

పోలీస్ సంస్కరణలతోనే ప్రజలకు భద్రత.................. 12

ఆదాయం లేకపోవటంతోనే..................................... 30

అవినీతి/అభివృద్ధి ఆంధ్రప్రదేశ్.................................... 31

అంకెల గారడీలా అక్షరాస్యత.......................................32

జిందాల్ బాధితులకు అండగా ఉంటా...................... 33

లోక్‌సత్తా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.............. 33


ప్రభుత్వాల వైఫల్యంతోనే పెరుగుతున్న...................... 34

జాతీయతకు సరైన నిర్వచనమిచ్చిన కలాం................ 34


# అమరావతిలో తప్ప మిగిలిన జిల్లాల్లో మనుషులు లేరా?



అమెరికా అధ్యక్షుడు కూడా ఖర్చు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.100 కోట్లను విమానాలు ఎక్కడానికి ఖర్చు చేశారు. ఒకపక్క రాష్ట్ర పరిస్థితి బాగోలేదని చెబుతూ, మరోపక్క హంగు, ఆర్భాటాలతో ప్రజల సొమ్ముని దుర్వినియోగం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమరావతి హవా నడుస్తోంది, మిగిలిన జిల్లాల్లో కనీసం మనుషులే లేనట్టు, వారికి ఇతర అవసరాలు ఉండవన్నట్టుగా రాష్ట్ర పాలకులు వ్యవహరిస్తున్నారు. మట్టి, నీరు సేకరించటం చూస్తుంటే సోమనాథ్ దేవాలయాన్ని నిర్మిస్తున్నట్టుందే తప్ప రాజధానిని నిర్మిస్తున్నట్టు లేదు. ఢిల్లీ వెళ్లి రాష్ట్రమంతటికీ మేలు చేసే ప్రత్యేక హోదా అడగకుండా కేవలం రాజధాని నిర్మాణానికి రాయితీలివ్వాలని సీఎం అడగటం న్యాయమా? అభివృద్ధి అంతా ఒకేచోట కేంద్రీకృతం కాకూడదని చెబుతున్నా చంద్రబాబు మళ్లీ అదే తప్పు చేస్తున్నారు. నాడు హైదరాబాద్‌ని చూసిన కళ్లతోనే నేడు అమరావతిని చూస్తున్నారు. ఫలితంగా తెలుగు ప్రజల మధ్య మరోమారు చిచ్చు పెట్టే కుట్రకు తెరలేపుతున్నారు. అన్ని ప్రాంతాలలో అన్ని రకాల పరిశ్రమలను ఏర్పాటు చేస్తే అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయి. ప్రస్తుతం చంద్రబాబు దృష్టంతా అమరావతి పైనే ఉంది. రియల్ ఎస్టేట్ కోసమే అమరావతిని వెలుగులోకి తెచ్చారు. భూమి పూజలు, పుష్కరాల పేరుతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుకుంటున్నారు? పండగలకు ఆర్భాటాలు తప్ప తెలుగు ప్రజలకు కీలకమైన పోలవరం ప్రాజెక్టును పట్టించుకోవటం లేదు. ఒడిశాతో మాట్లాడి మహానది నీటిని తెచ్చే ప్రయత్నం చేయటం లేదు. ఎంతో దూరదృష్టి ఉందని చెప్పుకునే చంద్రబాబు ఎందుకు ఆ దిశగా ప్రయత్నాలు చేయటం లేదో అర్థం కావటం లేదు. చంద్రబాబు ప్రచారానికి వెచ్చించే సొమ్ముతో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయవచ్చు. పరిశ్రమలకని పెద్దఎత్తున భూముల్ని సేకరిస్తున్నారు తప్ప పరిశ్రమలు మాత్రం ఏర్పాటు చేయటం లేదు. తీరప్రాంతమున్న దేశాలు ఎంతో అభివృద్ధి చెందితే, ఇక్కడ కావలసినంత తీరప్రాంతమున్నా అభివృద్ధి చెందకపోవటానికి పాలకుల విధానాలే కారణం. బాధితులకు సాయం చేయకుండా హుద్‌హుద్ పేరుతో సంవత్సరీకాలు జరపటం ఎవరి కోసం? రాష్ట్ర విభజన అనంతరం కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారే తప్ప ఒక్క కార్యక్రమమైనా ప్రజలకు పనికొచ్చేది చేపట్టారా?



## సంపాదక వర్గం

డా॥ జయప్రకాష్ నారాయణ్
ప్రధాన సంపాదకులు

### సంపాదక వర్గం

బండారు రామ్మోహన్‌రావు
డా॥ ఆలూరి విజయలక్ష్మి
కె.వి. కుటుంబరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆలిమిల్లి




# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**
తులిప్స్ అపార్ట్‌మెంట్స్
6-3-655, ఫ్లాట్ నెం. 407
సివిల్ సప్లయిస్ ఆఫీస్ వెనుక
సోమాజిగూడ, హైదరాబాద్ - 500 082

**ఫోన్ : 040-23310288**
**ఫోన్ / ఫ్యాక్స్ : 040-23311816**

accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

*జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం:* **040-23311816**

*విడి ప్రతి : రు. 10 ,*
*ఏడాది చందా : రు. 200*
*మూడేళ్ళ చందా : రు. 500*

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజీ | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

♦ ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# గురువులూ, విజ్ఞత గల నేతలూ! దాడులపై స్పందించండి: జేపీ



దాద్రీ అమానుషం తర్వాత కనీస పశ్చాత్తాపం కూడా లేకుండా మాంసం తినేవారిపై, జంతువధశాలలపై ప్రతీకార దాడులు కొనసాగుతుండటం దిగ్భ్రాంతికరమని, ఈ తిరోగమన, మతిమాలిన చర్యలపై ఆధ్యాత్మిక గురువులు, విజ్ఞత గల నాయకులు మౌనం వీడి స్పందించాలని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ విజ్ఞప్తి చేశారు.

మాంసాంహారం కోసం గోవధ చేశారని ఉత్తర ప్రదేశ్ మెయిన్‌పురిలో ఒక వర్గంవారిపై శుక్రవారం మూకుమ్మడి దాడులకు తెగబడటంపై జేపీ స్పందిస్తూ, ఈ ఆధునిక కాలంలో ఇలాంటి పనులు హేయమని, ఆహారపు అలవాట్లు వ్యక్తిగతమని అన్నారు. నాకు శాకాహారం ఇష్టం కాబట్టి ఇతరులను మాంసం తినవద్దని బలవంతం చేసే అధికారం నాకు లేదు అన్నారు. స్వేచ్ఛ అంటే, ఇతరులకు హాని కలిగించనంతవరకూ మనకు నచ్చింది చేసే హక్కన్నారు.


సారే జహాఁ సే అచ్ఛా అయినా భారతదేశం సారే జహాఁ ఏక్‌హీ తర్‌హా కాదని, కొన్ని భాగాలు 21వ శతాబ్దంలో ఉంటే, కొన్ని ఇంకా 18వ శతాబ్దంలోనే మగ్గుతున్నాయని జేపీ అన్నారు. మనం ముందుకెళ్దామనుకుంటున్నామా? వెనక్కి వెళ్లాలనుకుంటున్నామా? అని ప్రశ్నించారు.

10000 ఏళ్ల క్రితం వ్యవసాయం వచ్చేదాకా మానవజాతి అంతా మాంసమే తిని బతికిందని, రుగ్వేద కాల ఆర్యులు కూడా మాంసం తిన్నారని, దాడులకు తెగబడుతున్న మతదురభిమాన శుంఠలు చరిత్రను తెలుసుకోవాలని జేపీ అన్నారు. సుమారు 70,000 ఏళ్ల క్రితం తోబా పర్వతం బద్దలవటంతో మానవజాతిలో చాలామంది అంతరించిపోగా, ప్రపంచవ్యాప్తంగా వేలమంది మాత్రమే బతికిబట్టకట్టారని, మనమంతా వారి వారసులమేనని గుర్తుచేశారు.

ప్రపంచమంతా మనవాళ్లే అని వసుధైక కుటుంబ భావనని బోధించిన మన సంస్కృతిని సంకుచితత్వం, విద్వేషాలతో పరిమితం చేయాలనుకోవటం సహించరానిదని జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ◆


# కల్బుర్గి హంతకులకు కూడా అదే గతి పట్టాలి: జేపీ

## తాలిబనీకరించేందుకు ప్రయత్నిస్తున్న హిందువులతో అందరికీ ప్రమాదమని హెచ్చరిక



తొమ్మిదేళ్ల క్రితం ముంబయి స్థానిక రైళ్లలో వరస పేలుళ్లకు కారకులైన వారికి కఠిన శిక్షల్ని విధించటం సరైన న్యాయమని, అది అవసరమని, కల్బుర్గి తదితర సామాజిక యోధుల్ని హత్య చేసినవారికి కూడా అదే గతి పట్టాలని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. తాలిబన్లను, ఐఎస్ఐఎస్‌ను అనుకరిస్తున్న హిందువులు హిందూయిజానికి, మానవ జాతికి అత్యంత ప్రమాదకర శత్రువులని, సామరస్యత, సహనం, భిన్నత్వం పట్ల గౌరవంలోనే దేశభక్తి ఉంటుందని అన్నారు. తినటానికి ఆవు మాంసం దాచుకున్నారని ఉత్తర ప్రదేశ్‌లో ఒక వ్యక్తిని రాళ్లతో కొట్టి చంపటం మన సమాజాన్ని తాలిబనీకరించే ప్రయత్నాలకు మరో ఉదాహరణని, క్షుద్రపూజలకు ఆంధ్రప్రదేశ్‌లో ఒక పిల్లాడిని బలి ఇచ్చిన ఘటన అంతే భయంకరమైనదని అన్నారు. భారతీయ సమాజం చార్వాకుడ్ని, కణాదుడ్ని, మహావీరుడు, బుద్ధుడు, అజ్ఞేయవాదులు, నాస్తికులు, భక్తి సాధువులు, ఇతర సంస్కర్తల్ని గౌరవించిందని గుర్తుచేశారు. భారతదేశం నుంచి అన్ని రకాల ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలన్నారు.

### గాంధీని పునరావిష్కరించుకోవాలి




మహాత్మాగాంధీ 146వ జన్మదినోత్సవం సందర్భంగా జేపీ నివాళులర్పిస్తూ, మహాత్ముడు ఆచరించి చూపిన విలువలను వ్యక్తులుగా, వ్యవస్థగా మనం ఏమేరకు పాటిస్తున్నామో నిజాయతీగా సమీక్షించుకోవాల్సిన సమయమిది అన్నారు. అన్యాయాన్ని కొనసాగించే యథాస్థితిని ప్రశ్నించటం, ఘర్షణ, రక్తపాతం లేకుండా నిర్మాణాత్మక, సృజనాత్మక ఒత్తిడిని కొనసాగిస్తూ మార్పుని సాధించటం – గాంధీ ప్రధాన సందేశమన్నారు. లింగ, కుల, వర్ణ, మత వివక్షలకు వ్యతిరేకంగా పోరాటం, సమాజంలో – ప్రకృతిలో సామరస్యత గాంధీ వారసత్వాలన్నారు. అధికారం ఒక లక్ష్యానికి మార్గమే తప్ప అంతిమం కాదు అని గాంధీ భావించారని, పరిమిత ప్రభుత్వం, నైతిక రాజకీయాలను ప్రజాసేవకు మార్గంగా గుర్తించటం, అధికారాన్ని వికేంద్రీకరించి స్థానిక ప్రభుత్వాలకు, వార్డు స్థాయిలో ప్రజలకు సాధికారత కల్పించటం, అందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం, చట్టబద్ధ పాలనతోనే గాంధీ కలలుగన్న రాజకీయం సాకారమవుతుందని అన్నారు. సామరస్యత, అందరికీ అవకాశాలున్న మానవీయ, న్యాయబద్ధ సమాజమే గాంధేయం తప్ప, బట్టలు ధరించటంలో ఆయన్ను అనుకరించటం, ఆధునికతను వ్యతిరేకించటం కాదన్నారు. గాంధీని పునరావలోకనం చేసుకోవటం ఈవేళ్టి రాజకీయ, సామాజిక పరిస్థితుల్లో చాలా అవసరమని జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ◆

# భయానకమైన రాజకీయ మలుపు

- శేఖర్ గుప్తా

*ఆవు మాంసం తిన్నారని ఉత్తర ప్రదేశ్‌లో దాద్రీలో ఒక వ్యక్తిని సామూహికంగా హత్య చేసిన ఘటన మన రాజకీయాల్లోని భయానకమైన మలుపును సూచిస్తోంది. బీజేపీ నిర్ద్వంద్వంగా ఖండించలేని లేదా తమకు సంబంధం లేదని ప్రకటించలేని హిందూ దురహంకార మూకల మిలిటెన్సీ పెరగడాన్ని అది సూచిస్తోంది.*



బీజేపీ ప్రధాన జాతీయ పార్టీగా ఎదగడాన్ని నేను అతి దగ్గరగా పరిశీలించాను. అయినా "అంచున ఉండే శక్తులు" అనే పదం ఎప్పుడు ఎలా పుట్టుకొచ్చిందో ఖచ్చితంగా చెప్పలేను. బహుశా 1992 చలికాలంలో అయోధ్యలో బాబ్రీ మసీదు విధ్వంసానికి ముందు అది వాడుకలోకి వచ్చి ఉండవచ్చు. మధ్యేవాద శక్తులు ఆ అంచున ఉండే శక్తులను సవాలు చేయలేకపోతే, అవి రూపాలను మార్చుకుని విస్తరిస్తాయి. ప్రధాన స్రవంతినే అవి మింగేస్తాయి. వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్‌లు ఒకప్పుడు అంచున ఉండే శక్తులు, నేడవి బీజేపీ "సోదర సంస్థలు". సనాతన సంస్థ, సమాధాన సేన, అభినవ్ భారత్ నేటి శివారు సంస్థలు.

ఆవు మాంసం తిన్నారని ఉత్తర ప్రదేశ్‌లో దాద్రీలో ఒక వ్యక్తిని సామూహికంగా హత్య చేసిన ఘటన మన రాజకీయాల్లోని భయానకమైన మలుపును సూచిస్తోంది. బీజేపీ నిర్ద్వంద్వంగా ఖండించలేని లేదా తమకు సంబంధం లేదని ప్రకటించలేని హిందూ దురహంకార మూకల మిలిటెన్సీ పెరగడాన్ని అది సూచిస్తోంది. ఆ హత్యను అది విమర్శిస్తుందేగానీ మరో అరడజను విధాలుగా దాన్ని తక్కువ చేసి చూపుతోంది. అదెలాగో చూడాలంటే, మీరు నా మిత్రుడు, బీజేపీ ఎంపీ, ఆర్ఎస్ఎస్ మేధావి తరుణ్ విజయ్ 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో రాసిన వ్యాసాన్ని చూడండి. మహమ్మద్ అఖ్లాఖ్‌ను 'కేవలం అనుమానంతోనే' మూకుమ్మడిగా కొట్టి చంపేయడాన్ని హిందూత్వ స్ఫూర్తి, భారతీయత అంగీకరించదు. నా తండ్రి గోమాంసం తినలేదని రుజువైతే అప్పుడు ఆయన్ను ఎవరైనా తిరిగి తెస్తారా? అని ఆయన కుమార్తె అడగటం సరైనదే. అంటే, అతను ఒకవేళ నిజంగానే గోమాంసాన్ని తిని ఉంటే, అలా అని ఆ గుంపు వద్ద స్పష్టమైన ఆధారం ఉంటే, దానికి ప్రతీకారం తీర్చుకోవటం న్యాయమేనని అంతరార్థం. కానీ అసలు ప్రశ్న అతను గోమాంసం తింటే మాత్రం ఏం? అనేదే. ఉత్తరప్రదేశ్‌లో అది చట్టవిరుద్ధమేమీ కాదు. దాన్ని నిషేధించిన చోట అలాంటి నేరాలతో వ్యవహరించటానికి కఠిన చట్టాలున్నాయి.

### సమస్యను తగ్గించి చూపే ప్రయత్నాలు

విడివిడిగా ఉన్న ఈ చుక్కలన్నిటినీ కలిపి చూద్దాం. మత

(హిందూ) విశ్వాసులంతా గోమాంస భక్షణకు ప్రతీకారం తీర్చుకోడానికి సమీకృతం కావాలని పిలుపునివ్వడానికి గుడి లౌడ్ స్పీకర్‌ని ఉపయోగించుకున్నారు. స్థానిక ఎంపీ, కేంద్ర సాంస్కృతిక మంత్రితోపాటు ఇతర బీజేపీ నేతలు కూడా ఈ ఘటనను ఖండించటంలో తరుణ్ విజయ్ చూపినంతగానూ తగ్గించి చూపే ప్రయత్నం చేశారు. మంగళూరులో ప్రేమ జంటలను చావబాదటం పైనా, మహారాష్ట్ర, కర్ణాటకలలో హేతువాదులను హత్య గావించటంపైనా, 'రామ్‌జాదే-హరామ్‌జాదే' (అక్రమ సంతానాన్నిగాక రాముని పుత్రులనే ఎన్నుకోవాలనే నినాదం), 'ముస్లిం అయినా గానీ', 'పాకిస్తాన్‌కు పొండి' వంటి వ్యాఖ్యలపైనా బీజేపీ ప్రతిస్పందనలు బాగా ఆలోచించి, విస్పష్టంగా ప్రకటించినవే. హిందూ ర్యాడికల్ శక్తుల ప్రమేయమున్న ఉగ్రవాద కేసులు నత్తనడక సాగడాన్ని వీటికి జోడించి మరీ చూడండి. అభినవ్ భారత్ నిజంగానే ఓ చిన్న అంచులోని బృందమే అయినట్టయితే, మరి అదేదో బాధిత సంస్థ అయినట్టు దాన్ని ఎందుకు కాపాడుతున్నట్టు?

***ఓ అత్యున్నతస్థాయి జపనీయ లేదా కొరియన్ ఎంఎన్‌సీ ఎగ్జిక్యూటివ్ ఇంటిపై ఓ కానిస్టేబుల్ దాడి చేసి, అతని ఫ్రిజ్ నుంచి మాంసం ముక్కని తీసుకుని లేబరేటరీలకు పంపే సన్నివేశం కోసం ఇప్పుడు ఎదురుచూస్తున్నాను. దయచేసి నవ్వేయకండి. అలాంటివి నిజంగానే జరుగుతాయి. అప్పుడు మోదీ కోరుకోని విధంగా ఓ మొట్టమొదటిస్థాయి దౌత్య సంక్షోభం తలెత్తడం, అది ప్రపంచవ్యాప్తంగా పతాక శీర్షికలకు ఎక్కడం మీరు చూడాల్సి వస్తుంది.***

దాద్రీ ఘటన మన రాజకీయాల్లో మలుపు అన్నాను. దేశ విభజన అల్లర్ల తర్వాత మొట్టమొదటిసారిగా ఒక గుడి లౌడ్ స్పీకర్‌ని జనాన్ని రెచ్చగొట్టటానికి ఉపయోగించినందువల్ల మాత్రమే నేను అలా అనలేదు. అదీ ఒక ప్రాముఖ్యత గల విషయమే. అయినా దేవాలయాలు తమ మత విశ్వాసులను పిలవడం హిందూ సంప్రదాయమే. కానీ లౌకిక శక్తులుగా తమకు తాము గొప్పలు చెప్పుకునే వారంతా ఈ ఘటనపై సాపేక్షికంగా మౌనంగా స్పందించడం అంతకంటే ముఖ్యమైన అంశం. దాద్రీ ఢిల్లీకి కేవలం 40 నిముషాల దూరంలోనే ఉంది. అయినా కాంగ్రెస్ అగ్రనేతలెవరూ ఆ గ్రామానికి ఓ పాదయాత్రనో లేదా నిజనిర్ధారణ కార్యక్రమాన్నో వెంటనే చేపట్టలేదు. లాలూ, నితీష్, మమత అంతా లౌకికవాదం ఓట్లు కోరుకునేవారే. అయినా ఆవుతో ముడిపడి ఉన్న విషయంలో జోక్యం చేసుకోవటానికి భయపడ్డారు. ఆవు పవిత్రత ఇప్పుడు పాకిస్తాన్ పట్ల శత్రుత్వమంత బహుముఖ పక్షపాత అంశంగా మారింది. హిందువులు అత్యధికంగా ఉండే రాష్ట్రమైన హర్యానా గోవధ చరిత్ర లేనిది. ఇప్పటికే అక్కడ గోసంరక్షణ చట్టం ఉన్నా, ఈ ఏడాది మార్చిలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మరింత కఠిన పదాలతోకూడిన గోసంరక్షణ, గోవ్యాప్తి చట్టాన్ని చేశారు.

## ముందుకు జరిగిన హిందూత్వ గోల్ పోస్ట్

ముందుగా గుర్తించాల్సిది, గోవధ నిషేధం నుంచి గోల్ పోస్టును గోవులను పెంపొందింపచేయటం వద్దకు జరిపారనేది. తద్వారా ఆ జంతువుకు పవిత్రతను మాత్రమేగాక, పరిపాలనలో చట్టబద్ధ హోదాను కూడా ఇచ్చారు. రెండు, దిగుమతి చేసుకున్న క్యాన్లలోని గోమంసాన్ని తినడాన్ని, గోవులను "వధించడానికి" ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చెయ్యడాన్ని (దాన్ని నిరూపించేదెవరు?) కూడా నిషేధించారు. ఆ చట్ట ఉల్లంఘనకు జైలు శిక్షను 10 ఏళ్లకు పెంచారు. అంతేకాదు, కఠోరమైన నూతన అత్యాచార చట్టంలోలాగా దోషులుగా ఆరోపణకు గురైన వారిపైనే నిర్దోషులమని నిరూపించుకునే బాధ్యతను ఉంచారు. కనికరించి ఆవు వాంగ్మూలాన్ని మాత్రం ఆమోదనీయం చేయకుండా వదిలేశారు. అంతేకాదు మరింత అసంబద్ధంగా, స్వాధీనం చేసుకున్న మాంసాన్ని పరీక్షించటానికి రాష్ట్రవ్యాప్తంగా లేబరేటరీల నెట్‌వర్క్‌ని ఏర్పాటు చేయాలని కూడా ఆ చట్టం నిర్దేశించింది. నేనేమైనా అతిశయోక్తులు చెబుతున్నానేమో అనుకుంటే ఆ చట్టం పూర్తిపాఠాన్ని మీరే చదవండి. ఏ గురుగావ్‌లోనో నివసిస&ఉతన్న ఓ అత్యున్నతస్థాయి జపనీయ లేదా కొరియన్ ఎంఎన్‌సీ ఎగ్జిక్యూటివ్ ఇంటిపై ఓ కానిస్టేబుల్ దాడి చేసి, అతని ఫ్రిజ్ నుంచి మాంసం ముక్కని తీసుకుని లేబరేటరీలకు పంపే సన్నివేశం కోసం ఇప్పుడు ఎదురుచూస్తున్నాను. దయచేసి నవ్వేయకండి. అలాంటివి నిజంగానే జరుగుతాయి. అప్పుడు మోదీ కోరుకోని విధంగా ఓ మొట్టమొదటిస్థాయి దౌత్య

సంక్షోభం తలెత్తడం, అది ప్రపంచవ్యాప్తంగా పతాక శీర్షికలకు ఎక్కడం మీరు చూడాల్సి వస్తుంది.

## ఎదురులేని గో రాజకీయాలు

ఈ చట్టాన్ని దానిలోని అసంబద్ధతలన్నిటితో సహా శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించటమే ఇక్కడ ముఖ్యమైన అంశం. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దానికి అనుకూలంగా ఓటు వేశారు. ఆ పార్టీ అత్యంత సీనియర్ నేత భూపిందర్ సింగ్ హుదా ముఖ్యమంత్రిని అభినందించారు. గో రాజకీయాలకు ఎదురేలేదని హిందూత్వ గ్రూపులు కనిపెట్టాయి. ములాయం-అఖిలేష్ ప్రభుత్వం దాద్రీ ఘటనపై స్పందించిన తీరు అన్నిట్లోకీ అత్యంత దిగ్భ్రాంతికరమైనది. వారి పోలీసులు ఆ మాంసాన్ని పరీక్షకు పంపారు. ఎక్కడికో నాకు తెలియదు. పొరుగు రాష్ట్రమైన హర్యానాలో అలాంటి ల్యాబ్‌లను ఇంకా నిర్మించనేలేదు. సునంద థరూర్ మరణించిన రెండేళ్లకు ఆమె విసెరా శాంపుల్స్‌ను అమెరికాకు పంపాల్సి వచ్చింది! ఫోరెన్సిక్ సైన్స్ అలాంటి స్థితిలో ఉన్న దేశంలో మనం జంతు మాంసం ఏ జాతికి చెందినదో తెలుసుకోవాల్సి వస్తోంది.

**గో రాజకీయాలకు ఎదురేలేదని హిందూత్వ గ్రూపులు కనిపెట్టాయి. ములాయం-అఖిలేష్ ప్రభుత్వం దాద్రీ ఘటనపై స్పందించిన తీరు అన్నిట్లోకీ అత్యంత దిగ్భ్రాంతికరమైనది. వారి పోలీసులు ఆ మాంసాన్ని పరీక్షకు పంపారు. ఎక్కడికో నాకు తెలియదు. పొరుగు రాష్ట్రమైన హర్యానాలో అలాంటి ల్యాబ్‌లను ఇంకా నిర్మించనేలేదు. సునంద థరూర్ మరణించిన రెండేళ్లకు ఆమె విసెరా శాంపుల్స్‌ను అమెరికాకు పంపాల్సి వచ్చింది! ఫోరెన్సిక్ సైన్స్ అలాంటి స్థితిలో ఉన్న దేశంలో మనం జంతు మాంసం ఏ జాతికి చెందినదో తెలుసుకోవాల్సి వస్తోంది.**

ఇది, ఏప్రిల్ 2007 చివర్లో 43 డిగ్రీల ఎండలో మిట్టమధ్యాహ్నం వేళ నేను ఉత్తర ప్రదేశ్‌లోని ధరంపూర్ గ్రామానికి వెళ్లినప్పటి సంగతిని గుర్తుకు తెస్తోంది. ఆ గ్రామం పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లోని బింజోర్‌కు వెలుపల ఉన్నది. ఆ ప్రాంతం కూడా దాద్రీ, ముజఫర్‌నగర్‌లతో కూడిన మతపరంగా సున్నితమైన అర్ధచంద్రాకార ప్రాంతంలో భాగం. అది శాసనసభ ఎన్నికల కాలం. బీజేపీ యువమోర్చాలో సాపేక్షికంగా జూనియర్ కార్యకర్తగా ఉన్న అశోక్ కటారియా జనాన్ని ఉత్సాహపరిచే పాత్ర పోషిస్తున్నాడు. హిందూ మహిళల అభద్రత గురించి, ఐఎస్ఐ సెల్స్ చురుగ్గా ఉండటం, ఆ జిల్లాలో ముస్లింల జనాభా 41శాతానికి చేరటం వల్ల జాతీయ భద్రతకు ఏర్పడిన ముప్పు గురించి అతడు మాట్లాడాడు. ఇక ఆ తదుపరి మాంసం తినడం పైకి వెళ్లాడు. "వాళ్లిప్పుడు కుక్కలు, పిల్లులు, గుర్రాలు, ఒంటెలు, ఏనుగులు, పాములను, భగవంతుడు, ప్రకృతి సృష్టించిన ఏ జంతువునైనా తినొచ్చు. కానీ ఒక్క గోమాంసం తినడం మాత్రం మానుకోవాలి. ఎందుకంటే, గోవు మాకు మాతృమూర్తి. ఎవడైనా ఆవును చంపాడంటే ఆ లం..............కును మేం చంపిపారేస్తాం" అంటూ విరుచుకుపడ్డాడు. అప్పటికి అక్కడికి రాజ్‌నాథ్ సింగ్ కొంత అసమ్మతిపూర్వకంగా తలపంకిస్తూ వచ్చారు. "యువరక్తం కదా, ఒక్కోసారి వేడెక్కిపోతూ ఉంటుంది" అంటూ ఆయన తర్వాత దాన్ని తక్కువ చేసి చూపారు. ఆయన ఈవారం జరిగినదానికి కూడా అసమ్మతి చూపుతారనే ఆశిస్తున్నాను. అయితే కటారియా ఇప్పుడు, సాధ్వీ నిరంజన్ జ్యోతితోపాటు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుల్లో ఒకరు.

## ఒబామాను చూసైనా నేర్చుకోండి

ఈ వ్యాసం రాస్తున్న సమయంలో టీవీలో అమెరికా అధ్యక్షుడు ఒబామా ఒరెగాన్ కాల్పులపై మాట్లాడుతున్నారు. అది ప్రపంచంలోనే అత్యంత ఫెడరల్ దేశం. శాంతిభద్రతల విషయంలో ఆయన మాట చెల్లదు. అయినా ఆయన కేవలం రెండు గంటల్లోనే సహానుభూతితో, ఉద్వేగంతో బహిరంగంగా మాట్లాడుతున్నారు. పదిహేనురోజుల క్రితమే "కూల్ క్లాక్ అహ్మద్" సమస్యలో జోక్యం చేసుకున్నారు. ఆయన ఎవర్నీ సంతృప్తిపరచడం లేదు. తిరిగి భరోసానిస్తూ రాజధర్మాన్ని నిర్వర్తిస్తూ చాలా చిన్నదైన మైనారిటీ అయిన, భారత్‌లో కంటే చాలా ఎక్కువ అనుమానాస్పదంగా చూసే ముస్లింలకు చేయిచాస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి మీడియా సలహాలు నచ్చవు. కనీసం ఆయన తన మిత్రుడు బరాక్‌ను చూసైనా నేర్చుకోవాలి.

('సాక్షి' సౌజన్యంతో) ◆

# కోట్లు పెట్టి ఓట్లు కొంటుంటే, దోచుకుంటుంటే ఎమర్జెన్సీ మళ్లీ వస్తే ఎంత, రాకపోతే ఎంత: జేపీ




**1975లో** విధించిన యుద్ధంలాంటి ఎమర్జెన్సీ ఈవేళ మనదేశంలో లేకపోవచ్చుగానీ మన రోజువారీ జీవితంలో అరాచకత్వం, హక్కుల భంగం, అవినీతి, చట్టబద్ధ పాలన కొరవడటం, అధికారం కేంద్రీకృతమవటం అప్రకటిత ఎమర్జెన్సీయేనని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. మన రాజకీయ, పాలనా వ్యవస్థల్ని ప్రక్షాళన చేసుకోకుండా, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసుకోకుండా మళ్లీ ఎమర్జెన్సీ రాదు అని సంబరపడటం అమాయకత్వమన్నారు. కోట్లు పెట్టి ఓట్లు కొంటూంటే, అధికారంలోకి వచ్చాక దోచుకుంటుంటే ఎమర్జెన్సీ మళ్లీ వస్తే ఎంత, రాకపోతే ఎంత అన్నారు.

(జేపీ వైద్య విద్యను అభ్యసిస్తున్నప్పుడు ఎమర్జెన్సీ వచ్చింది. అత్యయిక స్థితి, జనతా ప్రభుత్వం, తదనంతర పరిణామాలు విద్యార్థి జేపీ మీద తీవ్ర ప్రభావం చూపాయి. దీంతో, డాక్టర్‌గా స్థిరపడాల్సిన జేపీ జనజీవితంలో సమూల మార్పు తేవటం కోసం ఐఏఎస్‌గా, ప్రజాస్వామ్య సంస్కరణోద్యమకర్తగా మారారు. నూతన రాజకీయ సంస్కృతికి నాంది పలికారు. పౌరునిగా, పౌరసమాజ ఉద్యమకారునిగా, రాజకీయవేత్తగా తన లక్ష్యాల సాధన కోసం పార్టీ పరంగా, పార్టీలకతీతంగా బహుముఖ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. ఎమర్జెన్సీ వ్యతిరేకపోరాటంలో పాల్గన్న పలువురు యాంగ్రీ యంగ్‌మెన్ వివిధ వృత్తులలో స్థిరపడినా, కొందరు ఆరు నెలల్లో రావాల్సిన మార్పుకి అరవై ఏళ్లు తీసుకునే సాంప్రదాయ రాజకీయాల్లో ఇమిడిపోయినా, జేపీ మాత్రం అంబేద్కర్ తపించిన రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం సంస్కరణోద్యమాన్ని కొనసాగిస్తూ, ప్రత్యామ్నాయ రాజకీయ సంస్కృతిని నిర్మిస్తున్నారు)

తన ఆలోచనాతీరుని, జీవితగమనాన్ని నిర్దేశించిన ఎమర్జెన్సీని విధించి నలభై ఏళ్లయిన సందర్భంగా జయప్రకాష్ నారాయణ్ నిశితంగా స్పందిస్తూ, ఈదేశం బాగుపడుతుందనే ప్రగాఢ విశ్వాసంతో లక్షలాదిమందిమి విద్యార్థులుగా, పౌరులుగా ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటాన్ని ఎంతో ఆవేశంతో చేశామని గుర్తుచేసుకున్నారు. దేశానికి ప్రయోజనకరమైతే కళాశాల హాస్టల్ గది మూడో అంతస్తు నుంచి దూకమంటే దూకటానికి సిద్ధపడ్డామని అన్నారు. అయితే అవినీతి రాజకీయాల నిర్మూలనకు వ్యవస్థల నిర్మాణం కాకుండా కేవలం ప్రధాని ఇందిరాగాంధీని గద్దె దింపటమే ఏకైకమార్గమన్నట్టు ఉద్యమం చేయటం వల్ల ఎమర్జెన్సీపై పోరాటం తాము ఆశించిన మార్పును సాధించలేకపోయిందని, జాతినిర్మాణం అసంపూర్ణ విప్లవంగానే మిగిలిపోయిందని అన్నారు.

ఎమర్జెన్సీని విధించిన కాంగ్రెస్ సహా ఏ పార్టీ ఈ నలభై ఏళ్లలో ఎమర్జెన్సీని విధించలేదు, ఇక ముందు ఏ పార్టీ విధించదు. కానీ ఎమర్జెన్సీని పెట్టకపోతే దేశమంతా బాగున్నట్టే లెక్కా? ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే మిమ్మల్ని వేధిస్తూ లంచాలు గుంజుతున్నంత వరకూ, మీ భూముల్ని ఎవరైనా కబ్జా చేసి అదేమంటే మీ నోరు నొక్కే అవకాశమున్నంత వరకూ ఎమర్జెన్సీ ఉన్నట్టే లెక్క అని జేపీ అన్నారు.

ఎమర్జెన్సీని తలపిస్తూ చట్టం కేవలం అధికారంలో ఉన్నవారి సొంత ప్రయోజనాల కోసం పనిచేస్తుండటం కళ్లముందే చూస్తున్నామని, ఒక సామాన్యుడికి పోలీస్ స్టేషన్‌కి



వెళ్తే న్యాయం జరిగే పరిస్థితి ఇప్పటికీ లేదని జేపీ అన్నారు. నిన్నగాక మొన్న ఓటుకు కోట్లు, పార్టీ ఫిరాయింపుల కుంభకోణాలకు వ్యతిరేకంగా కూకట్‌పల్లిలో ఆందోళన చేస్తున్న లోక్‌సత్తా కార్యకర్తల మీద ఫిరాయింపులకు పాల్పడ్డవారు దాడి చేస్తే, ఆ ఫిర్యాదును తీసుకోవటానికి కూడా పోలీసులు ముందుకురాలేదన్నారు. పార్టీ నేతలు గట్టిగా పోట్లాడాకే మొక్కుబడిగా ఎఫ్ఐఆర్ నమోదుచేశారని, దోషుల మీద చర్యలు తీసుకోవటం అనుమానమేనని అన్నారు. జనాన్ని ఎమర్జెన్సీలోలాగా కాల్చి చంపకపోవచ్చుగానీ వారికి రక్షణ లేకుండా చేస్తూ, వారి హక్కుల్ని కాలరాస్తుంటే, అందులో పోలీసులు, ప్రభుత్వం భాగస్వాములుగా ఉంటే ఇక ఆనాటి ఎమర్జెన్సీ లేదు గదా అని సంబరపడటంలో అర్థమేమిటని ప్రశ్నించారు.

భారత్‌లో ఎమర్జెన్సీని విధిస్తున్నట్టు స్వదేశీ మీడియాకు కూడా తెలియలేదని, 1975, జూన్ 25 అర్ధరాత్రి బీబీసీ రేడియో ద్వారా తాను తెలుసుకున్నానని జేపీ చెప్పారు. ఎమర్జెన్సీ కాలంలో అధికారమంతా కేంద్ర ప్రభుత్వం గుప్పెట్లోకి వెళ్లి రాష్ట్రాలు నామమాత్రంగా మిగిలిపోయాయయని, భారతదేశం ఏకరాష్ట్ర (యూనిటరీ) దేశంగా మారిపోయిందన్నారు. బడితె ఉన్న వాడిదే బర్రె కావటంతో అధికారమున్న రాజకీయ నేతలే కాకుండా లాఠీ ఉన్న పోలీసులు కూడా నిరంకుశ చక్రవర్తుల్లా ప్రజల్ని పీడించారన్నారు. తనకబట్టలు డ్రైక్లీనింగ్ చేసిన బిల్లును ఇచ్చినందుకు ఆ యజమానిని ఢిల్లీలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ జైలుకు పంపాడన్నారు. టెన్నిస్ కోర్టులో తనను కొన్ని నిముషాలపాటు వేచిచూసేలా చేసినవారిని మధ్యప్రదేశ్‌లో ఒక కలెక్టర్ మీసా కింద అరెస్టు చేశాడని, మహిళల్ని చెరపట్టేందుకు భర్తల మీద కేసులు పెట్టారని అన్నారు. అలా ఆటవికమైనరీతిలో ఈరోజు ప్రజల మీద దాడులు జరగకపోవచ్చుగానీ, పోలీసు స్టేషన్లలో, ఇతర ప్రభుత్వకార్యాలయాల్లో రోజువారీ పనులలో ప్రజల్ని వేధించటం, లంచాలు గుంజటం, సామాన్యుల భూముల్ని కబ్జా చేసి అదేమంటే దాడి చేయటం, ప్రశ్నించినవారి గొంతు నొక్కటం, అధికారాన్ని కేంద్రీకరించి ప్రజల్ని బిచ్చగాళ్లుగా చూడటం ఇవన్నీ అధికార దుర్వినియోగానికి, జవాబుదారీతనం లేకపోవటానికి నిదర్శనమని అన్నారు. 44వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్రాల అనుమతి లేకుండా ఎమర్జెన్సీని విధించే అవకాశం లేదు కాబట్టి, 1975 కాలం నాటి ఎమర్జెన్సీ యథాతథంగా మళ్లీ మనకు రాకపోవచ్చుగానీ, మరోరూపంలో ఆ సవాలు మనల్ని వెన్నాడుతోందన్నారు.

ఎమర్జెన్సీరహిత భారతదేశ నిర్మాణానికి రాజకీయ, పాలనా, ఎన్నికల, పోలీసు, న్యాయసంస్కరణలతో వివక్ష లేకుండా అందరికీ ఎదిగే అవకాశాలనిచ్చే సరైన వ్యవస్థల్ని నిర్మించటం మన ముందున్న ఏకైక పరిష్కారమని జేపీ అన్నారు. చట్టబద్ధ పాలన, అధికార వికేంద్రీకరణ, ప్రభుత్వ కార్యాలయాల్లో హక్కుగా ప్రజలకు సేవలు, అందుబాటులో నాణ్యమైన విద్య, ఆరోగ్యం, ఉపాధి, తేలిగ్గా న్యాయం, బలమైన అవినీతి నిర్మూలనా వ్యవస్థల్ని, సమర్థులు, నిజాయతీపరులు ఎన్నికయ్యే వ్యవస్థను ఏర్పరుచుకోవాలన్నారు. ఆటగాళ్లు మారితే చాలదని, ఆటనియమాలు మారాలని అన్నారు.

ఈ ప్రజాస్వామ్య విప్లవం సాధ్యమై జాతినిర్మాణం జరగాలంటే, లేకి చర్చల స్థానంలో ప్రమాణాలున్న బహిరంగ చర్చలు, రాజ్యాంగం ఆశించిన విలువైన లక్ష్యాలను ఏ రూపంలో సాధించటం అన్నదే మన కార్యాచరణకు కొలమానం కావటం కీలకమని జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ◆

# పోలీసు సంస్కరణలతోనే ప్రజలకు భద్రత




- డా॥ జయప్రకాష్ నారాయణ్

***చిన్న నేరాలను కట్టడి చేసి పెద్ద నేరాలను నివారించే వ్యవస్థీకృత ఏర్పాట్లు మనకు లేకపోవటం వల్ల నేరసంస్కృతి ఏదోకరోజు ఉపద్రవంలా సమాజం మీద విరుచుకుపడే ప్రమాదం పెరుగుతోంది. అందుకే ఈవేళ భారతదేశం ఎదుర్కొంటున్న పెనుసవాళ్లలో చట్టబద్ధ పాలన మొట్టమొదటి వరసలో ఉంది. ఓట్లు, సీట్లు, వసూళ్లు, వంశపారంపర్య పదవులు తప్ప ప్రజల భద్రతను పట్టించుకోని రాజకీయానిదే ఈ నేరం.***

ర్యాగింగ్, అత్యాచారాల్లో అమాయకులు బలైపోయినా వెనక బడాబాబులు, రాజకీయ నాయకులు ఉంటే నిజాలు బైటికి రావు, అరెస్టులు, సాక్ష్యాలు ఉండవు, ఎన్‌కౌంటర్లలో నిజాలు తెలియవు, అధికారంలో ఉన్నవారు, వారి బంధుమిత్ర సపరివారం చట్టాన్ని ఎలా ఉల్లంఘించినా, ఎంత రెడ్‌హ్యాండెడ్‌గా దొరికినా కేసులుండవు, సాక్ష్యాలు లేవని తీవ్ర నేరాల కేసుల్ని కూడా కొట్టేస్తారు, మనకు సేవలందించాల్సిన పోలీసు స్టేషన్‌లలో వేధింపులు లేకుండా పనులు చేసి పెడతారని గూండాలకి, వాజమ్మలకి కూడా ఓట్లు వేసేస్తున్నాం, రోడ్ల మీద వీరంగం చేసి ఎవరైనా జనజీవనాన్ని స్తంభింపచేసేయొచ్చు, స్థానిక అక్రమ మద్యం వ్యాపారాల్ని, రౌడీయిజాన్ని అడ్డుకునేవారుండరు, ప్రజల రోజువారీ భద్రతకు కనీస గ్యారంటీ ఉండదు – ఇదీ మన చట్టబద్ధ పాలన! కుటుంబ వ్యవస్థో, మరో సాంస్కృతిక విలువో సమాజంలో ఉన్న బలం కారణంగా ఇక్కడ పరిస్థితి అదుపులో ఉన్నట్టు కనిపిస్తుందిగానీ, ఇక్కడేదో పటిష్టమైన చట్టబద్ధ పాలన ఉండబట్టి కాదు. పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో ఆ అంతర్గత బలాలు కూడా చాలటం లేదు. సాంకేతిక వినియోగంలో పోలీసుల కంటే నేరస్తులు ముందే ఉంటున్నారు. దీనికితోడు, చిన్న నేరాలను కట్టడి చేసి పెద్ద నేరాలను నివారించే వ్యవస్థీకృత ఏర్పాట్లు మనకు లేకపోవటం వల్ల నేరసంస్కృతి ఏదోకరోజు ఉపద్రవంలా సమాజం మీద విరుచుకుపడే ప్రమాదం పెరుగుతోంది. అందుకే ఈవేళ భారతదేశం ఎదుర్కొంటున్న పెనుసవాళ్లలో చట్టబద్ధ పాలన మొట్టమొదటి వరసలో ఉంది. ఓట్లు, సీట్లు, వసూళ్లు, వంశపారంపర్య పదవులు తప్ప ప్రజల భద్రతను పట్టించుకోని రాజకీయానిదే ఈ నేరం.

ఆటవిక రాచరికపు రోజుల్లో కూడా చట్టబద్ధ పాలన తొలి ప్రాధాన్యతాంశంగా ఉండేది. క్రూరులైన చక్రవర్తులు సైతం ప్రజలను కాపాడటానికి తన, పర భేదం లేకుండా న్యాయాన్ని అమలుచేసిన దాఖలాలు అనేకం ఉన్నాయి. కానీ ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థ అని చెప్పుకుంటున్న భారతదేశంలో మాత్రం పదవిలో ఉన్నవారిని, డబ్బున్నవారిని కాపాడటానికి, సామాన్యుల్ని శిక్షించటానికే చట్టవ్యవస్థలు పనిచేస్తున్నా యనటానికి రుజువులు కోకొల్లలు. ప్రభుత్వాలు తాము మొట్టమొదట చేయాల్సిన చట్టబద్ధపాలనతో ప్రజలకు భద్రత, రవాణా, మౌలికసదుపాయాల కల్పన, విద్య, ఆరోగ్యం,

నైపుణ్యాలు అందించటం వంటి బాధ్యతల్ని వదిలేసి, తాత్కాలిక తాయిలా లివ్వటం, ప్రజల వ్యక్తిగత అలవాట్లను శాసించటం వంటి కార్యక్రమాల్లో మునిగితేలుతున్నాయి. చట్టబద్ధ పాలనను ఒక సంస్కృతిగా మార్చుకోకపోతే ప్రజలకు భద్రత ఎండమావే అవుతుంది. ప్రభుత్వాలు మారుతుంటాయిగానీ, వేధింపులు, అత్యాచారాలు, ఎన్‌కౌంటర్లు కొనసాగుతూనే ఉంటాయి. ఎంత అభివృద్ధిని సాధించామని చెప్పుకున్నా ఏదోకరోజు అలవిమాలిన సంక్షోభం తప్పదు.




**చట్టబద్ధ పాలనకు కావలసిన పోలీసు సంస్కరణల్ని సాధించటం భారతదేశ నేపథ్యంలో అత్యంత కష్టసాధ్యమైన కార్యాల్లో ఒకటి. ఏ పదవిలో ఉన్నా, ఎంత సంపన్నులైనా సరే చట్టబద్ధంగా వ్యవహరించాల్సిందే అని రాజ్యాంగసూత్రానికి మన పాలకులే తూట్లు పొడుస్తున్నారు.**

కానీ, చట్టబద్ధ పాలనకు కావలసిన పోలీసు సంస్కరణల్ని సాధించటం భారతదేశ నేపథ్యంలో అత్యంత కష్టసాధ్యమైన కార్యాల్లో ఒకటి. ఏ పదవిలో ఉన్నా, ఎంత సంపన్నులైనా సరే చట్టబద్ధంగా వ్యవహరించాల్సిందే అని రాజ్యాంగసూత్రానికి మన పాలకులే తూట్లు పొడుస్తున్నారు. ఎందుకంటే, మన రాజ్యవ్యవస్థ కేంద్రీకృత పాలనతో కొందరు ఫ్యూడల్ నేతల, అధికారుల చెప్పుచేతల్లో నడుస్తోంది. వాళ్ల పెత్తనం సాగాలంటే పోలీసు బలగం ఉండాలి. పోలీసులతో అణచివేత చేయించాలి. నీటి తగాదాలో రెండు రాష్ట్రాల పోలీసులూ శత్రుసైన్యాల్లా తలపడటాన్ని, నాకూ పోలీసులున్నారు, నీకూ పోలీసులున్నారు అని బాహాటంగానే ముఖ్యమంత్రులు తెగబడటాన్ని చూస్తున్నాం. తర్వాతి అవరోధమేమిటంటే, పోలీసు వ్యవస్థని సంస్కరించటానికి ఇంకా అనేక ఇతర రంగాల్లో కూడా సంస్కరణల్ని కతీసుకురావాల్సుంటుంది. ఇంత వ్యవస్థీకృతంగా సంస్కరణల్ని తెచ్చే సంకల్పం, ఓపిక, సామర్థ్యం మన రాజకీయ, అధికార వ్యవస్థలకు లేదు. మనకు కావలసిందల్లా, తాత్కాలిక ఉపశమనాన్ని, భారీ పబ్లిసిటీని ఇచ్చే చిట్కాల్లాంటి చట్టాలు తప్ప ప్రజలకు నిజంగా అవసరమైన శాసనాలు కాదు. విద్యాహక్కు చట్టాన్నే తీసుకోండి. మన విద్యావ్యవస్థ ప్రపంచంలోనే అధ్వాన్నంగా తయారైనా విద్యాహక్కు చట్టంతో ఓ విప్లవాన్ని తెచ్చామని భ్రమల్ని ప్రచారం చేస్తున్నారు. తర్వాత సమస్య, భయం. ఒక విభాగం చేసిన తప్పుల్ని సరిచేయటానికి ఇంకో విభాగం తప్పుల్ని చేయటం, ఒక విభాగాన్ని సంస్కరించటమంటే సరైన ప్రత్యామ్నాయమేమిటో తెలియకుండా ఉన్నవాటన్నిటినీ కూల్చి పారేయాలనే ధోరణి ఆనవాయితీగా కొనసాగుతున్న మన వ్యవస్థలో పోలీసు వ్యవస్థను ముట్టుకుంటే ఎంత గందర గోళమొస్తుందోనన్న భయం కూడా పాలకుల్ని వెన్నాడుతుంటుంది.

ఈ అవరోధాలన్నిటితోపాటు, శాంతిభద్రతల సమస్య, అత్యాచారాలు, ఎన్‌కౌంటర్లు వంటివి జరిగితే రాస్తారోకోలు, ధర్నాలు చేయటం తప్ప పోలీసు సంస్కరణల కోసం ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజం, ప్రజాసంఘాల నుంచి చొరవ కనిపించటం లేదు. కొంత ప్రయత్నం చేస్తున్నవారు కూడా పోలీసు సంస్కరణలు అంటే డీజీపీల నియామక పద్ధతులు, పదవీ కాలం పెంపు అనుకుంటున్నారు. మా భద్రత కోసం చట్టబద్ధ పాలనకకావాలి, అందుకోసం పోలీసు సంస్కరణల్ని అమలు చేయాలి అని అందరం అవగాహనతో గళం విప్పి ఏకతాటిపై పోరాడితేనే ప్రభుత్వాలు కదులుతాయి. మనకు నిజమైన భద్రత సమకూరుతుంది.

ముఖ్యంగా ఐదు పోలీసు సంస్కరణలు తక్షణం అవసరమని భావిస్తాను.

మొదటిది, నేరపరిశోధనను సాధారణ శాంతిభద్రతలను చూసే ఇతర పోలీసు విభాగం నుంచి వేరుచేయాలి. రాజకీయ జోక్యానికి ఆస్కారం లేకుండా నేరపరిశోధనా విభాగానికి జవాబుదారీతనంతో కూడిన స్వయంప్రతిపత్తిని కల్పించాలి.

రెండోది, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన పోలీసు వ్యవస్థ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే మామూలు నేరగాళ్లకన్నా దుర్మార్గంగా తయారవుతుంది. అందుకే పోలీసులకు స్వేచ్ఛనిస్తూనే జవాబుదారీతనంతోపాటు నిరంతర పర్యవేక్షణకు ఏర్పాటు చేయాలి.

మూడోది, పోలీసు సిబ్బంది నియామకాలలో సమూల మార్పులు. దర్యాప్తు విభాగంలో అధికారి స్థాయి నియామకాలనే చేయాలి. కనీసం ఏఎస్ఐ స్థాయి నుంచే రిక్రూట్‌మెంట్ ఉ

ండాలి. యాంత్రికమైన పనులు చేసే పోలీసు పనులకు మాత్రమే కానిస్టేబుల్ స్థాయి నియామకాన్ని కొనసాగించాలి. పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో పోలీసు సిబ్బంది సంఖ్యను కనీసం 50శాతం మేర పెంచాలి. ఇప్పుడు కేవలం లక్షమంది జనాభాకు 130 మంది పోలీసులే ఉన్నారు. ప్రతి జిల్లాకూ ఒక ఫోరెన్సిక్ ల్యాబరేటరీని ఏర్పాటు చేయాలి. ఆధునిక సమాచార వ్యవస్థతో పోలీసు బృందాలు వేగంగా స్పందిచేలా, నేరాల్ని ఛేదించేలా మౌలిక వసతుల్ని ఏర్పాటు చేయాలి. మహిళా పోలీసు అధికారుల రిక్రూట్‌మెంట్ ఎంతో అవసరం. కొత్త రిక్రూట్‌మెంట్‌లో కనీసం 33శాతం మహిళలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. కమ్యూనిటీ, వలంటీర్ పోలీసింగ్‌ను పోలీసు వ్యవస్థలో భాగంగా చేసి పెట్రోలింగ్, చిన్న నేరాలు, పౌర రక్షణ వంటి పనుల్లో వినియోగించుకోవాలి.

నాలుగోది, స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రాసిక్యూషన్‌ని ఏర్పాటు. జ్యుడీషియరీ నుంచి ప్రతి జిల్లాకూ ఒక జిల్లా అటార్నీని ఐదేళ్ల పదవీకాలంతో ఏర్పాటు చేయాలి. దర్యాప్తు, ప్రాసిక్యూషన్ ఈ అటార్నీ పర్యవేక్షణలోనే జరగాలి. దీనివల్ల మానవ హక్కుల పరిరక్షణ, క్రిమినల్ కోర్టులతో సమన్వయానికి ఎక్కువ అవకాశం ఉంటుంది.

ఐదవది, చిన్న నేరాలను సీబీ, సీఐడీ పరిధిలోకి తేకుండా స్థానిక పోలీసులు, కమ్యూనిటీ బృందాలే పరిష్కరించే ఏర్పాటు చేయాలి. తక్కువ ఖర్చుతో వేగంగా న్యాయం అందించేందుకు, దోషుల్ని శిక్షించేందుకు ప్రతి 50,000 జనాభాకు ఒక స్థానిక న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలి. లోక్‌సత్తా కృషితో 2009లో స్థానిక న్యాయస్థానాల (గ్రామన్యాయాలయాల) చట్టం వచ్చింది. కానీ వీటిని ఏర్పాటు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయి. స్వతంత్ర న్యాయవ్యవస్థలో భాగంగానే స్థానిక న్యాయస్థానాలను ఎక్కడికక్కడ ఏర్పాటు చేస్తే, మహిళలపై వేధింపులు సహా చాలా రోజువారీ నేరాలను అదుపుచేయవచ్చు.

**మీకు తెలుసో, తెలియదో, ఈనాటికి కూడా బ్రిటన్‌లో రాణి గాని, రాజు గాని హౌస్ ఆఫ్ కామన్స్‌కి వెళ్లటం చట్టవిరుద్ధం. దేశానికే రాజు. కానీ అక్కడున్నటువంటి, మన పార్లమెంటు, మన లోక్‌సభకి సమానమైనటువంటి హౌస్ ఆఫ్ కామన్స్‌కి వెళ్లటం చట్టవిరుద్ధం. అక్కడికి వెళితే, ఆ రాజుకో, రాణికో శిక్షపడుతుంది.**

ఇక ఇవన్నీ చేసినా, నేరస్తుడే పాలకుడు, పాలకుడే నేరస్తుడు అవుతున్నప్పుడు, సరైన రీతిలో సమూల రాజకీయ మార్పుల్ని తీసుకురాకుండా సమాజాన్ని రక్షించటం సాధ్యం కాదు. రాజకీయ ప్రక్షాళన ఇక్కడ వేరే అంశమే అయినా పోలీసు సంస్కరణలు ఆశించిన లక్ష్యాన్ని సాధించాలంటే మంచి రాజకీయం కీలకమని మాత్రం మర్చిపోకూడదు.

పోలీసు సంస్కరణల్ని, నేపథ్యాన్ని కొంత సమగ్రంగా పరిశీలిద్దాం.

మీకు తెలుసో, తెలియదో, ఈనాటికి కూడా బ్రిటన్‌లో రాణి గాని, రాజు గాని హౌస్ ఆఫ్ కామన్స్‌కి వెళ్లటం చట్టవిరుద్ధం. దేశానికే రాజు. కానీ అక్కడున్నటువంటి, మన పార్లమెంటు, మన లోక్‌సభకి సమానమైనటువంటి హౌస్ ఆఫ్ కామన్స్‌కి వెళ్లటం చట్టవిరుద్ధం. అక్కడికి వెళితే, ఆ రాజుకో, రాణికో శిక్షపడుతుంది. ఆ కారణంగా ప్రతి ఏడాది ఉభయ సభలను ఉద్దేశించి మన రాష్ట్రపతిలాగా అక్కడ రాణి ప్రసంగం చేస్తున్నప్పుడు హౌస్ ఆఫ్ లార్డ్స్‌కి వెళ్లిమాట్లాడతారు. హౌస్ ఆఫ్ లార్డ్స్‌లోనేమో సీట్లు చాలవు. వీళ్లందరూ అక్కడి హౌస్ ఆఫ్ లార్డ్స్‌కి పోతారు. అక్కడి లార్డ్స్ మెంబర్లు, కామన్స్ మెంబర్లు అందరు కూడా. వాళ్లందరు బెంచీల మీద, కుర్చీల మీద ఎగబడి నిల్చోవలసి వస్తుంది. ఎందుకంటే, స్థలం లేదు అక్కడ. అంటే చట్టం ఈనాటికి కూడా, అది సాంప్రదాయమే కావచ్చు, కానీ ఒక చట్టం ఉంది. దాన్ని ఈనాటికి కూడా తూచ తప్పకుండా పాటించటం జరుగుతుంది. ఎందుకని మ్యాగ్నాకార్టా వచ్చింది, ఎందుకని ఇలాంటి నిబంధనలు ఏర్పడ్డాయి, ఎందుకని అమెరికన్ రాజ్యాంగం వచ్చింది, ఎందుకని మన రాజ్యాంగం వచ్చింది, ఎందుకని ఈ కట్టుబాట్లు చేసుకున్నాం అంటే, రాజైనా, బంట్రైనా, ఉన్నతాధికారి అయినా, సామాన్యుడైనా, చట్టం ముందు సమానంగా ఉండాలి, చట్టం రక్షణ సమానంగా అందరికీ లభించాలి.

1924లో బ్రిటన్‌లో ఓ ఉదంతం జరిగింది. దాన్ని క్యాంప్‌బెల్ ఎఫైర్ అంటారు. వివరాలు మనకి అక్కర్లేదు. కానీ

ఆనాడు ఆ క్యాంప్‌బెల్ అనేటువంటి ఒకతను కమ్యూనిస్టు గూఢచారిగా వ్యవహరించాడు. ఆ రోజుల్లో రష్యాలో కమ్యూనిజం అప్పుడే వచ్చింది 1917 నుంచి. యూరప్‌లో చాలామందికి ఈ కమ్యూనిస్టులు లేకపోతే సోవియెట్లు అంటే బోలెడంత మమకారం ఉండేది. వారికేమీ దేశద్రోహం చేయాలని కోరిక కాదు. సమాజం మారాలని వారికి ఆరోజుల్లో కమ్యునిజం పట్ల సద్భావం ఉండేది. కాబట్టి వాళ్లలో కొంతమంది సోవియెట్ యూనియన్‌కి గూఢచారులుగా వ్యవహరించారు. మరికొంతమంది సమాచారం అందజేశారు. రకరకాలుగా జరుగుతుండేది. దేశమంతా అది ఒక కీలకమైన అంశంగా ఉండేది. ఆ నేపథ్యంలో ఈ క్యాంప్‌బెల్ అనేవాడు ఆ సోవియెట్ యూనియన్‌కి గూఢచారిగా వ్యవహరించాడు. స్పైగా వ్యవహరించాడనే ఆరోపణలు వచ్చాయి. అప్పుడు రామ్‌సే మెక్‌డొనాల్డ్ ప్రభుత్వం వచ్చింది. ఆ ప్రభుత్వం కేబినెట్‌లో ఒక నిర్ణయం తీసుకున్నారు – ఇతని మీద కేసున్నప్పటికీ, సాక్ష్యాలున్నప్పటికీ మేము ఈ కేసును ఉపసంహరించుకుంటామని. ఆ ఒక్క కారణంగా ఆ ప్రభుత్వం పతనమైంది. ఒక క్రిమినల్ కేసులో జోక్యం చేసుకున్న కారణంగా ప్రభుత్వం పతనమైంది. 1924 నుంచి ఈవేళ్టికి 91 సంవత్సరాలు గడిచాయి. అప్పటి నుంచి ఇప్పటిదాకా ఒక్క క్రిమినల్ కేసులో కూడా ప్రధానమంత్రిగాని, మంత్రిగానీ జోక్యం చేసుకుని, మీరు ఈ కేసులో ఇట్లా చేయండి అన్న ఉదంతం బ్రిటన్ చరిత్రలో లేదు ఈ 91 సంవత్సరాలలో. కానీ మనదేశంలో పోలీసు స్టేషన్లలో ఎస్‌హెచ్‌వోలుగా వెళితే, ఒక ఎమ్మెల్యేనో, ఎంపీనో ఫోన్ చేసి ఫలానావాడి మీద ఎఫ్ఐఆర్ కట్టండి, ఫలానా వాడ్ని వదిలేయండి అని చెప్పకుండా ఒక్కరోజు కూడా ఉండదు. అంటే ఎంత తేడా ఉంది! ఏమి ఆశిస్తున్నాం మనం? మన రాజ్యాంగ విలువలు ఏమి చెబుతున్నాయి, వాస్తవానికి ఏమి జరుగుతుందనే దానికి ఈ అంతరం ఇంత బృహత్తరంగా ఉంది. టోనీ బ్లెయిర్ ప్రధానమంత్రిగా ఉండగా, ఓ సంఘటన జరిగింది. ఆయన కొడుకు తప్పతాగి రోడ్డు మీద పడ్డాడు. కొందరు కుర్రవాళ్లు, 18,19 సంవత్సరాల వయసు వచ్చినప్పుడు ఆకతాయి పనులు చేస్తారు. చాలామందికి ఆ వయసులో కొన్ని దుడుకుచర్యలు ఉంటాయి. ఆ కుర్రాడు తప్పతాగి పడిపోయి ఉన్నాడు రోడ్డు మీద. అలాంటి సంఘటన జరిగితే, బ్రిటన్‌లో అక్కడ ప్రొటోకాల్ ఏమిటంటే, ఆ కుర్రాడిపై పెద్దగా కేసులేవీ పెట్టరు. ఎందుకంటే అతనేమీ హింసకు పాల్పడలేదు, భయంకరమైన తప్పుకాదు. కొంచెం మందలించి, ఆ తల్లిదండ్రుల్ని పిలిచి వాళ్లకి క్లాసు తీస్తారు. వాళ్లకు చీవాట్లు వేస్తారు కౌన్సెలింగ్‌తో. మీ పిల్లల్ని ఎలా పెంచాలి ఈ టీనేజ్‌లో అని ఒక క్లాస్ తీస్తారు. టోనీ బ్లెయిర్ ఆనాడు ప్రధానమంత్రి. ప్రధానమంత్రిని, ఆయన భార్యను పోలీసు స్టేషన్‌కి రప్పించి, మిగతావాళ్ల లాగానే వాళ్లిద్దరికీ కూడా గంటసేపు క్లాసు తీశారు. మన మునిసిపల్ కార్పొరేటర్ కొడుకు అలా చేస్తే, కార్పొరేటర్‌ని పిలిచి క్లాసు తీసే ప్రయత్నం చేయండి, ఏం జరుగుతుందో తెలుస్తుంది! చట్టబద్ధ పాలన అంటే కేవలం మాటలు కాదు.

**బరాక్ ఒబామా అమెరికా రాష్ట్రపతి అయినారు. కొంతకాలం క్రితం భారత్‌కి వచ్చారు గదా. ఆయన రాష్ట్రపతి అయినప్పుడు ఇల్లినాయ్ రాష్ట్రానికి ఆయన సెనేటర్. ఆ రాష్ట్రం నుంచి ఎన్నికైనటువంటి సెనేటర్‌ని, రాష్ట్రంలో ప్రజలంతా ఎన్నుకుంటారు.**

ఇంకో ఉదంతం 2008లో మీ అందరికీ గుర్తుండి ఉంటుంది. బరాక్ ఒబామా అమెరికా రాష్ట్రపతి అయినారు. కొంతకాలం క్రితం భారత్‌కి వచ్చారు గదా. ఆయన రాష్ట్రపతి అయినప్పుడు ఇల్లినాయ్ రాష్ట్రానికి ఆయన సెనేటర్. ఆ రాష్ట్రం నుంచి ఎన్నికైనటువంటి సెనేటర్‌ని, రాష్ట్రంలో ప్రజలంతా ఎన్నుకుంటారు. ప్రత్యక్ష ఎన్నిక. సహజంగా రాష్ట్రపతి అయ్యారు కాబట్టి ఆయన ఆ సెనేటర్ పదవికి రాజీనామా చేశారు. అక్కడి చట్టం ప్రకారం, మళ్లీ ఎన్నికలు వెంటనే జరగవు. మనలాగా బై ఎలక్షన్లు నెలకో, రెండు నెలలకో జరగవు చాలా చోట్ల. మళ్లీ ఎన్నికలు వచ్చేదాకా ఆ సెనేటర్ పదవికి నియామకాన్ని నామినేషన్ ద్వారా చేసే అధికారం రాష్ట్ర గవర్నర్‌కి ఉంది. అమెరికాలో సెనేట్ అంటే ప్రపంచం మొత్తం మీద బహుశా అత్యున్నతమైనటువంటి స్థాయి గల చట్టసభ. 100 మంది సెనేటర్లు ఉంటారు. ఒక్కో రాష్ట్రానికి ఇద్దరు. ప్రపంచంలో దానికి మించినటువంటి స్థాయి, హోదా, గౌరవం ఉన్నటువంటి చట్ట సభ సాధ్యం కాదు ఈవేళ పరిస్థితుల్లో. ఆ పదవికి ఎంపిక చేయాలి. రాడ్ బ్లాగొజెవిచ్ అని రాష్ట్ర గవర్నర్‌గా ఉన్నాడు.

ఆయన ప్రత్యక్షంగా ఎన్నికైన గవర్నర్. రాడ్ బ్లాగొజెవిచ్ డెమోక్రాటిక్ పార్టీ వాడు. అంటే బరాక్ ఒబామా పార్టీ వాడు. ఎన్నికైన అధ్యక్షుడి పార్టీ. ఆనాడు దేశంలో జాతీయస్థాయిలో ఉన్నటువంటి పార్లమెంటు – అమెరికన్ కాంగ్రెస్ అంటాము మనదేశంలో – ఉభయ సభల్లో కూడా డెమోక్రాటిక్ పార్టీయే మెజారిటీ. ఆ డెమోక్రాటిక్ పార్టీకి చెందినటువంటి ఈ బ్లాగొజెవిచ్ ఏమిచేశాడూ – మరి సెనేటర్ పదవి ఖాళీ అయింది. బోలెడంత డిమాండ్ ఉన్నది, ఎన్నికలకు బోలెడంత ఖర్చు పెట్టాలి, మనలాగా ఓట్లు కొనడం కాకపోయినా కూడా, ప్రచారం కోసం ఖర్చుపెట్టాలి. నిజాయతీ అయిన ఖర్చే పెట్టాలి. కానీ దానికి నిధులు వసూలు చేయాలి – కాబట్టి డబ్బు అడిగాడు. లంచంగా అడగలేదు. నా ఎన్నికల నిధి కోసం, మీరు నాకు కొంత డబ్బుని చెక్కురూపంలో ఇస్తే, నేను మీరు చెప్పినవాణ్ణి నియమిస్తానని చెప్పి ఒక సంప్రదింపులు జరిపాడు. బేరాలు ఆడాడు. అంతే. తీసుకోలేదు, లంచంగా అడగలేదు. చెక్ రూపంలో తన ఎన్నికల నిధికి విరాళం అడిగాడు. ఎంత అడిగాడూ, ఒక లక్ష, రెండు లక్షల డాలర్లు. అంటే, మన డబ్బులో డాలరును రూపాయలుగా మార్చినా కూడా కొనుగోలు విలువతో కాకుండా, ఒక 50,60 లక్షలు. ఒక కోటి రూపాయలు అనుకోండి. మనదేశంలో రాజ్యసభకు మీకు సీటు ఇవ్వాలంటే 50 కోట్లు. లోక్‌సభకు ఎన్నికవ్వాలంటే 30 నుంచి 50 కోట్లు ఖర్చు! కొన్నిచోట్ల 150 కోట్లు. అలాంటిది అమెరికాలో సెనేటర్ పదవికి ఎంపికచేయడం కోసం ఆయన అడిగింది విరాళంగా ఒక 50, 60 లక్షలు. కొనుగోలు శక్తి రీత్యా అయితే, బహుశా 10–15 లక్షలు మన రూపాయలలో. అంటే మన వాళ్లని ఎవరైనా అడిగితే, అసలు ఆలోచించకుండా ఆ డబ్బు ఇచ్చేస్తారు. అయితే, అది కూడా తీసుకోలేదు. బ్లాగొజెవిచ్‌కి ఏమైంది వెంటనే? కొద్దిరోజుల్లోగా అతని పదవి పోయింది. అతని రాజకీయ భవిష్యత్తు సమాధి అయిపోయింది. అతని కుటుంబం నడివీధుల్లో పడ్డది. అతనికి 14 ఏళ్ల జైలు శిక్ష పడింది ఆ తరువాత. ఇంతే జరిగింది.

చట్టబద్ధ పాలన అనేది నినాదం కాదు. పోలీసు యంత్రాంగానికిగానీ, న్యాయవ్యవస్థకుగానీ ఇలాంటి చట్టబద్ధ పాలనలో ఓ పక్కన సామర్థ్యం కావాలి, మరోపక్క నిజాయతీ కావాలి, ఇంకోపక్క నిష్పాక్షికత కావాలి, ఇంకోపక్కన స్వతంత్రంగా పనిచేసేటువంటి ఆ స్థైర్యం కావాలి. అన్నిటినీ మించి ప్రజల్లో విశ్వసనీయత కావాలి. ఈ మొత్తాన్నీ కలగలిపితేగానీ నిజమైన చట్టబద్ధ పాలన రాదు. కాగితం మీద చెప్పుకుంటే రాదు. ఈ నేపథ్యంలో మనం చట్టబద్ధ పాలనను, పోలీసు సంస్కరణల్ని చూడాలి. ఎందుకంటే, పోలీసు సంస్కరణల్ని గురించి చాలామంది మాట్లాడుతున్నారు. కానీ ఆ సంస్కరణలు కేవలం పోలీసుల దృష్టితో చూస్తే చాలదు. సమాజం అవసరాల్ని, పోలీసు యంత్రాంగం సరిగా పనిచేయటానికి కావలసిన అవసరాల్ని రెండింటినీ మేళవించటం ఎట్లాగ?. ఎందుకంటే అధికారమనేది ఎవరికిచ్చినా చాలా ప్రమాదకరం. ఎలాంటి అధికారం ఇచ్చినా కూడా. ఇందాక దామోదర్ చెప్పారు. ప్లేటో తన రిపబ్లిక్‌లో ప్రతిపాదించింది – తత్వవేత్తే రాజు అయినట్టయితే, రాజే తత్వవేత్త అయినట్టయితే అసలు చట్టం అక్కర్లేదు. అనుకున్నాడాయన. " If the philosophers are kings and the kings are philosophers, there is no need for laws." రిపబ్లిక్‌లో ప్రధానమైనటువంటి వాదన అది. కానీ అదే ప్లేటో, ఆయన జీవితం చరమ ఘడియల్లో, చాలాకాలం తర్వాత మరో పుస్తకం రాశాడు. చాలామందికి దాని గురించి పెద్దగా తెలియదు. "The Laws" 'చట్టాలు' అని. ఎందుకని? అప్పటికి ఆయన అర్థం చేసుకున్నాడు. మానవ సమాజంలో తత్వవేత్తే రాజు అవడం చాలా అరుదుగా జరుగుతుంది. చాలా కష్టం. సాధారణంగా తత్వవేత్తలు రాజులు కారు. రెండు, ఒకవేళ తత్వవేత్త రాజయినా, రాజుగా ఉండి తత్వవేత్తగా కొనసాగటం చాలా కష్టం. అధికారం తలకెక్కుతుంది. మొదటగా తత్వవేత్తే అయినా, రుషి కూడా అధికారం రాగానే వాడి ప్రవర్తన మారిపోయే ప్రమాదం ఉన్నది. మూడు, ఒకవేళ అతని ప్రవర్తన మారకపోయినా, కేవలం రాజే తత్వవేత్త అనే మాత్రం చేత, అందరినీ ప్రభావితం చేయలేదు. యంత్రాంగంలో కొన్ని వేలమంది, లక్షలమంది తన మాట వినాలి. కాబట్టి కేవలం అతనిలో ఉన్నటువంటి మంచితనం, నిజాయతీ, నైపుణ్యం చాలవు. అంచేత, సమాజాన్ని మార్చాలి. సరైన రీతిలో నడపాలంటే, బలమైనటువంటి చట్టాలు, ఆ చట్టాల్ని



అమలుచేసేటువంటి ఒక స్పష్టమైన యంత్రాంగం, సంస్థాగతమైనటువంటి ఏర్పాట్లు కావాలి. ఇవి లేకపోయినట్టయితే సమాజం నడవదని 2400 సంవత్సరాల క్రితం ప్లేటో వివరించారు. అప్పటికీ, ఇప్పటికీ ప్రపంచంలో చర్చ ఇదే. వ్యక్తి స్వేచ్ఛకి, సమాజం కట్టుబాట్లకి, ఒక వ్యక్తి ఆశలు, ఆకాంక్షలకి, సమాజ భవిష్యత్తుకి మధ్య సంబంధాన్ని అన్వేషించటం ఎట్లా? రెంటినీ సమన్వయం చేయటం ఎట్లా? ప్రపంచంలో మనం ఎన్ని రాజ్యాంగాలు రాసుకున్నా, ఎన్ని విప్లవాలు వచ్చినా, ఎన్ని చర్చలు జరిగినా కూడా మౌలికమైన అంశమిదే– వ్యక్తి, సమాజం. ఈ రెంటికీ మధ్య సంబంధం. దాన్ని అన్వేషించటం. కాబట్టి దీన్ని ఏదో ఒక సిద్ధాంతపరమైన అంశంగానో, లేకపోతే ఏదో ఒక ఊకదంపుడు ఉపన్యాసంగానో, పాఠాల్లో జవాబు రాయడం కోసం, పరీక్షల్లో, లేకపోతే ఏదో సిద్ధాంతం చెప్పుకోవాలి కాబట్టి చేస్తున్నాం అంటే సరిపోదు. ఇది జీవితం. ఇది ఒక గర్వించే సమాజం, ఆధునిక సమాజం. ఒక స్వేచ్ఛాయుతమైన సమాజం. నాగరికమైన సమాజ నిర్మాణం కావాలంటే, సమర్థమైన, చట్టబద్ధమైన పాలన, దాన్ని అందించటం ఎట్లా అని ఆలోచించాలి. ఈ నేపథ్యంలో నేను ఈ ప్రస్తావన చేస్తున్నాను.

**ఇంకో సంఘటన ఒబామా రాక మునుపు, పత్రికలు, టీవీలలో చూస్తే, ఒకటే ఒక వార్త ప్రచారంలోకి వచ్చింది. సునంద పుష్కర్ హత్య కేసు. సరే, ఆవిడని చంపారా, చంపలేదా - మనకి తెలియదు. దేశంలో చాలామంది చనిపోతున్నారు, చాలా నేరాలు జరుగుతున్నాయి, కొన్నిటికి శిక్షలు పడతాయి, కొన్నిటికి పడవు, ఈవేళ కాకపోతే రేపు పడుతుంది, దీనిలో కొత్త ఏమీ లేదు.**

నేను చాలా క్లుప్తంగా కొన్ని అంశాలు ప్రస్తావిస్తాను ఇక. కొన్ని నెలల క్రితం ఈ సందర్భానికి సంబంధించి రెండు సంఘటనలు నన్ను బాగా కదిలించాయి. మీరు చాలామంది పత్రికల్లో చూసే ఉంటారు. ఇక్కడున్నటువంటి, శిక్షణ పొందుతున్నటువంటి పోలీసు అధికారులెవరికీ వారు పుట్టకముందు జరిగిన సంఘటన ఒకటి. 1974లో లలిత్ నారాయణ్ మిశ్రా, అప్పటి కేంద్ర రైల్వే మంత్రి. ఇందిరాగాంధీ గారికి చాలా సన్నిహితుడు. బాగా డబ్బు సంచులు వసూలు చేసేవాడని పేరు. ఆయన్ని చంపేశారు. సమస్తిపూర్ అనే చోట బాంబ్‌బ్లాస్ట్‌లో. ఆరోజుల్లో చాలా పెద్ద సంచలనాత్మకమైన సంఘటన అది. ఒక కేంద్ర కేబినెట్ మంత్రిని చంపటం అనేది చాలా విచారించదగినది. ఈ తరువాత, సరే ప్రధానమంత్రుల్ని, పెద్ద నాయకుల్ని కోల్పోయాం మనం. కానీ ఆనాడు నాయకుల రాజకీయ హత్యలు కొత్త. ఒక కేంద్ర కేబినెట్ మంత్రిని ఒక బాంబ్‌బ్లాస్ట్‌లో చంపటమనేది చాలా అనూహ్యమైన సంఘటన. దేశం మొత్తాన్నీ కదిలించినటువంటి సంఘటన. 2014 డిసెంబర్‌లో అనుకుంటాను, 40 ఏళ్ల తరువాత సరిగ్గా ఇప్పటికి క్రిమినల్ కేసులో నిందితులకు శిక్ష పడిందట. సరిగ్గా 40 ఏళ్లు అయింది. ఆయనేం పావం అనామకుడా? చనిపోయినప్పుడు కేబినెట్ మంత్రి. చాలా ప్రతిష్ఠ, అధికారం ఉన్న కేబినెట్ మంత్రి. మామూలు కేబినెట్ మంత్రి కాదు. అయినా కేసు కొలిక్కి రావటానికి 40 ఏళ్లు పట్టింది.

ఇంకో సంఘటన ఒబామా రాక మునుపు, పత్రికలు, టీవీలలో చూస్తే, ఒకటే ఒక వార్త ప్రచారంలోకి వచ్చింది. సునంద పుష్కర్ హత్య కేసు. సరే, ఆవిడని చంపారా, చంపలేదా – మనకి తెలియదు. దేశంలో చాలామంది చనిపోతున్నారు, చాలా నేరాలు జరుగుతున్నాయి, కొన్నిటికి శిక్షలు పడతాయి, కొన్నిటికి పడవు, ఈవేళ కాకపోతే రేపు పడుతుంది, దీనిలో కొత్త ఏమీ లేదు. కానీ నన్ను చాలా కదిలించిన విషయమేమిటంటే, ఢిల్లీ నగరంలో, చాలా హై ప్రొఫైల్ కేసు ఇది. ఒక ఎంపీగారి – బహుశా ఆనాడు మంత్రిగారు ఆయన – మంత్రి గారి భార్య అనుమానాస్పద మరణం. మరి మన పల్లెటూళ్లలో, మరోచోట అయితే టెక్నాలజీ ఉండదు, ఇన్‌స్టిట్యూట్స్ సపోర్టు ఉండదు. కానీ ఢిల్లీలో అలాంటి సమస్య ఉండదు. ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ సంస్థ ఉంది. ఇతర ఉన్నతమైన సంస్థలు ఉన్నాయి. కానీ డి.ఎన్.ఎ అనాలసిస్ రిపోర్టు ఎప్పుడొచ్చింది? సరిగ్గా ఒక్క సంవత్సరం గడిచిన తర్వాత. అది మర్డరే అనుకుందాం. లేదా కాదు అనుకుందాం. లేదా, అనుమానాస్పద మృతి అనుకుందాం. 2014 సంవత్సరంలో ఒక మృతి జరిగిన తర్వాత, ఒక సంవత్సరకాలం డి.ఎన్.ఎ కోసమని చెప్పి కాలయాపన చేస్తే, ఇంక చట్టబద్ధ పాలన ఎక్కడుంది? ఎవరిని ఉద్ధరిస్తున్నాం మనం? ఇలా ఏ అంశం చూసినా మీకు లోపం కనిపిస్తుంది. తీగలాగితే

డొంకంతా కదులుతుంది. ఇలాంటి వైఫల్యాలు ఏరోజు, ఏ అంశాలు, ఏ పేపరులో చూసినా కూడా మనకు స్పష్టంగా బోధపడుతుంది. ఏం చేయాలి ఈ నేపథ్యంలో? మీరు అనొచ్చు, మీకేమి అర్థమౌతుందనిచెప్పి. నాకు అర్థమైతేం లేదు. నేను ఏనాడూ యూనిఫారం ధరించలేదు. నా చేతుల్లో ఇంతవరకూ తుపాకీ పెట్టుకోలేదు. ఎవరైనా తుపాకీ చూపెట్టినా నేను దాన్ని తాకను కూడా తాకను. గన్‌మ్యాన్‌ని పెట్టుకోను. బలవంతంగా కొంతకాలంపాటు రుద్దారు. మీకిష్టం లేకపోయినా, మీ పై దాడులు జరిగే ప్రమాదం ఉందని. అసెంబ్లీలో గొడవ జరిగింది కాబట్టి కొంతకాలంపాటు రుద్దారు. ఈ తరువాత వాళ్లను పంపించాను నమస్కారం పెట్టి. వాళ్లు ఉన్నప్పుడు కూడా ఒక గంటైన తర్వాత వెళ్లిపొమ్మని చెప్పేవాడ్ని. వాళ్లు ఇదేంటి సర్ అనేవాళ్లు. కాబట్టి నాకు అనుభవం లేదు. కానీ ఒక పౌరుడిగా కొంత ఆలోచన, రెండవది, చట్టబద్ధ పాలన కోసం కృషి చేసినటువంటి కొంత అనుభవం.

ఇటీవలనే 99వ రాజ్యాంగ సవరణ వచ్చింది. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకంలో జవాబుదారీతనానికి జాతీయ జ్యుడీషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్ (ఎన్‌జేఏసీ) ఏర్పాటు కోసం. ఇందుకు పూర్తిగా, 10–15 ఏళ్లు కృషి చేసింది నేను, నా బృందం. ఇప్పటిదాకా ఉన్నత న్యాయమూర్తులను న్యాయమూర్తులే నియమించుకునే అప్రజాస్వామిక వ్యవస్థ నడిచింది. ఈ నియామకాలలో చట్టబద్ధ పాలనను తుంగలోకి తొక్కేసి, రాజ్యాంగాన్ని పాతిపెట్టేసి, ఒక ముల్లా రాజ్యాన్ని స్థాపించాలని సుప్రీంకోర్టు ప్రయత్నం చేసింది. మనందరికీ రాజకీయమంటే ద్వేషం కాబట్టి, సుప్రీంకోర్టు ఏమి చెప్పినప్పటికీ అది శిరోధార్యం అనుకుంటున్నాం. ఇది లాభం లేదని 10–15 ఏళ్లుగా నేను బృందంతో కలిసి వివిధ రూపాలలో పోరాడితే చివరికి 99వ రాజ్యాంగ సవరణ ఉన్నత న్యాయమూర్తుల నియామకం గూర్చి వచ్చింది. అట్లాగే స్థానిక న్యాయాలయాలు. అందరికీ స్థానికంగా, చిన్న కేసులు సులభంగా పరిష్కారం కావాలని 2009లోనే ఓ చట్టం వచ్చింది. దానికోసం, 10 ఏళ్లు కృషి చేశాను. స్థానిక న్యాయాలయాలు కావాలంటే, కాదు వాళ్లు గ్రామన్యాయాలయాలు చేస్తామన్నారు. సరే, ఏదో ఒకటి చెయ్యండయ్యా, "Something is better than nothing" అని అంటే, చివరికది వచ్చింది. ఒక మంచి చట్టమే వచ్చింది. ఎందుకంటే, ప్రతి అక్షరం అందులో చాలామేరకు రూపొందించింది నేను. అదివరకు లా కమిషన్ కూడా ఒక ప్రతిపాదన చేసింది. కానీ పట్టించుకోలేదు. ఇప్పుడు 2015కి వచ్చాం, గ్రామన్యాయాలయాల చట్టం వచ్చి 5 ఏళ్లు అయిపోయింది. 2009 నుంచి ఇప్పటికి దేశంలో 5000 కోర్టులు రావాల్సింది, కానీ కేవలం 172 కోర్టులు వచ్చాయి. మేమందరం చాలా జాగ్రత్తగా, హైకోర్టు పరిధిలో పూర్తిగా హైకోర్టు అదుపాజ్ఞలకు లోబడి ఉండేట్టుగా గ్రామన్యాయాలయాలని ఏర్పాటు చేయాలని గట్టిగా కట్టుదిట్టం చేశాం. ఏరకమైనటువంటి విమర్శలకు ఆస్కారం లేకుండా, ప్రతిఘటన లేకుండా లాయర్లు కూడా దీంట్లో ఉండొచ్చని ఏర్పాటు చేశాను. ప్రపంచమంతటల్లో ఇలాంటి ఏర్పాట్లున్నాయి. బ్రిటన్‌లో "స్మాల్ కాజెస్ కోర్టులు" ఉన్నాయి. అమెరికాలో "పీపుల్స్ కోర్టులు" ఉన్నాయి. అమెరికాలో ప్రతి సంవత్సరం




10 కోట్ల చిన్నచిన్న కేసులు, ట్రాఫిక్ అఫెన్సెస్, చిన్న నేరాలు అవన్నీ కూడా లోకల్‌గా ఐదునిముషాల్లో అయిపోతాయి. ఇక్కడ చిన్న,పెద్ద తేడా లేదు. మీరు ఒకసారి కోర్టుకు వెళితే, (ఈ ట్రైనింగ్‌లో భాగంగా వీళ్లని కోర్టుకు తీసుకెళ్తున్నారో లేదో నాకు తెలియదు) ఒక వారం రోజులు క్రిమినల్ కోర్టులో కిందిస్థాయిలో కూర్చునట్టయితే, రోజుకి 30 కేసులు పోస్టు చేస్తారు ఆ రోజు. ఈ 30 కేసులకి, ఆ ముద్దాయిల్ని, లేకపోతే సాక్షుల్ని పిలిపించాలంటే, అందరికీ సమన్స్ ఇవ్వాలి. వాళ్లందరినీ తీసుకురావాలి. అదంతా పోలీసుల బాధ్యత (కాగ్నిజబుల్ అఫెన్స్ కేసులు అయినట్టయితే) కోర్టుకి తీసుకొచ్చిన తరువాత, మొట్టమొదటి 3–4 గంటలు కాల్ వర్క్ అంటారు. ఆ కేసు చదవటం, నీవు ఉన్నావా, లేదా నీవు ఏం చెబుతావు, నీవు రెడీగా ఉన్నావా, లేదా వాయిదా కావాలా అని అడుగుతారు. మధ్యాహ్నం ఎప్పుడో ఒకటో, రెండో కేసుల హియరింగ్ జరుగుతుంది. ఎంత కాలం వృధా అవుతోంది! ఎంత మంది శ్రమ వృధా అవుతోందీ!? ఎంత నిర్లక్ష్యం చేస్తున్నాం? చట్టబద్ధ పాలన వైఫల్యం చూపాలంటే ఎక్కడికో వెళ్లక్కర్లేదు. తీగ లాగితే డొంకంతా కదులుతుంది.

ఈ నేపథ్యంలో మనం ఈవేళ కొన్ని మౌలికమైన మార్పుల కోసం సిద్ధపడాలి. మొదట అసలు రాజ్యానికి చట్టబద్ధ పాలన చేయటం, సమాజంలో అందరికీ న్యాయాన్ని అందించటం

కీలకమైన కర్తవ్యమా, కాదా అన్నది తేల్చుకోవాలి. ఈవేళ దేశంలో రాజ్యం ఇది తప్ప అన్నీ చేయొచ్చు అనుకుంటున్నాం మనం. 'సార్, మా అమ్మాయికి పెళ్లి కావట్లేదు' – "నీకు నేను భరోసా ఇస్తున్నాను, నాకు ఓటేయి చాలు." 'సార్, మావాడికి చదువు రావట్లేదు' – "నీకెందుకు అనుమానం, సర్టిఫికెట్ ఇచ్చేస్తాం, చదువు రాకపోయినా డిగ్రీ వచ్చేస్తుంది, ఏం భయపడనక్కర్లేదు నువ్వు." అంతేగానీ, 'మా ఆడపిల్ల బయటికెళుతుంది, ఆ అమ్మాయి భద్రత కావాలి' అంటే, "అబ్బెబ్బె, మనమేం చేస్తాం, కాలం నాశనమైపోయిందయ్యా, ఈరోజుల్లో సమాజం అంతా నాశనమైపోయిందయ్యా, అమ్మాయిని తలంచుకుని వెళ్లమను, అసలు బయటికి పంపించకుండా ఇంట్లో కూర్చోబెట్టు గొడవచేయకుండా" అంటారు. అంటే, ప్రభుత్వం ఏం చేయాలో దాన్ని నిర్లక్ష్యం చేసి, ఏది అవసరం లేదో, దానిలోకి వేళ్లు జప్పించి సమాజాన్ని గందరగోళపర్చింది. ముందు ఈ చర్చ తేలాలి. ఒకప్పుడు మోడరన్ బ్రెడ్ ఫ్యాక్టరీ ఉండేది. నేను ముఖ్యమంత్రిగారి కార్యదర్శిగా ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో విధానాల గురించి పట్టించుకోవటానికి ప్రయత్నం చేసేవాడ్ని. నాకు ఇంకే సబ్జెక్టూ వద్దనే వాణ్ణి. మా సిబ్బంది గొడవ పెట్టేవాళ్లు. అదేమిటి సార్, మన దగ్గరికి ఎవరూ రారు, చీఫ్ ఇంజినీర్లు రారు, మరొకరు రారు అని. ఎందుకయ్యా వాళ్లంతా అన్నాను. మామూలుగా ఈ ఆఫీసులో ఉంటే వాళ్లు వస్తుంటారు సార్ అన్నారు. అవేమీ వద్దని చెప్పాను నేను. కేవలం విధానపరమైన నిర్ణయాలు మాత్రమే నాకు కావాలి. మిగతావన్నీ, ఏ ఫైలూ నాకు వద్దని చెబితే వాళ్లు ఆశ్చర్యపోయారు. నేను విధానాలు చూద్దామనుకుంటే, నాకు కొన్ని వందల ఫోన్లు వచ్చేవి. ఏమిటి సార్, ఏపీ స్కూటర్స్‌లో 2వేల రూపాయల డిపాజిట్ కట్టాను, 7,8 ఏళ్లు అయింది సార్, ఇంతవరకూ స్కూటర్ రాలేదు, డిపాజిట్ రాలేదు, తిరిగి ఇవ్వలేదు, మీరేమన్నా తిరిగి ఇప్పిస్తారా అని. సిగ్గేసేది నాకు. అంటే, రాజ్యం ఏమి చేయాలనేది ఈవేళ రాజ్యం చేసేవాళ్లకి, రాజ్యం చేయాలని కోరుకునే వాళ్లకి, అధికార యంత్రాంగానికి, సమాజానికి, పత్రికలకి స్పష్టంగా అర్థం కావాలి. ఈ అవగాహన ఈ సమాజంలో సుతరామూ లేదు. రాజ్యం ఎందుకున్నదసలు. ప్రాచీన రాజ్యాంలో కూడా, ఆటవిక రాజ్యంలో కూడా, నియంతృత్వంలో కూడా, రాచరికంలో కూడా మొట్టమొదట రాజ్యం చేయవలసిన పని ఏమిటంటే, దేశ రక్షణ తర్వాత, చట్టబద్ధ పాలన.

**రాచరికంలో కూడా ప్రజలకు సమాజంలో రక్షణ, శాంతి, భద్రత, ఇవి అందించలేని వ్యవస్థ ఉండటానికి అర్హత లేదు. ఇది ఇవ్వలేనటువంటి సమాజానికి పన్నులు కట్టించుకునే అర్హతకూడా లేదు.**

కనీసం న్యాయం, రాజుగారు కోరిన న్యాయం, ఆయన అనుకున్న న్యాయం రాజుగారి మొదటి కర్తవ్యం. రాచరికంలో కూడా ప్రజలకు సమాజంలో రక్షణ, శాంతి, భద్రత, ఇవి అందించలేని వ్యవస్థ ఉండటానికి అర్హత లేదు. ఇది ఇవ్వలేనటువంటి సమాజానికి పన్నులు కట్టించుకునే అర్హతకూడా లేదు. కానీ మన సమాజంలో, ప్రభుత్వాలు ఏది చేయాలో దాన్ని పూర్తిగా విస్మరించి, ఏవి చేయలేవో, ఏది చేయకూడదో, దాన్లో వేలుపెట్టి అన్నిటినీ నాశనం చేస్తున్నటువంటి సందర్భంలో, ఇంత గందరగోళం చోటుచేసుకుంది. అందుకనే కొన్ని సందర్భాలలో నిరాశ చోటుచేసుకుంటుంది. చాలామంది మిత్రులు తరచూ అంటుంటారు.. "జయప్రకాష్ చాలా ఆశావాది, అందరు కూడా కారుచీకటిని చూస్తుంటే, దీపస్తంభాన్ని చూస్తుంటాడు అని." నిజమే. కారుచీకటిలో దీపస్తంభాన్ని చూసే అదృష్టం నాకు దక్కింది జీవితం మొత్తంలో. కానీ ఖచ్చితంగా కొన్ని రంగాల్లో పరిస్థితులు చాలా జటిలంగా ఉన్న మాట వాస్తవం. పరిష్కారాలు ఉన్నాయి. మొట్టమొదటిది, మనం గుర్తించాల్సింది, ఈవేళ పోలీసు యంత్రాంగంలో మనం చూస్తున్న లసుగులు, సంక్షోభం. దానికి కారణం పోలీసు యంత్రాంగం కాదు. రెండు కారణాలు, ఒకటి, రాజ్యవ్యవస్థలో, ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థలో అన్ని కులాలు, అన్ని వర్గాలు, ఎక్కువతక్కువ చదువుకున్నవారు, లేదూ గ్రామీణులు, పట్టణవాసులు, మగ, ఆడ తేడా లేకుండా అందరికీ ఓటు హక్కు ఇచ్చి ప్రజాస్వామ్యంలో, సమాన హక్కులు కనీసం రాజ్యాంగంలో ఇచ్చి మన పాలన చేయాలనుకున్నప్పుడు, ఎంతో గందరగోళం చోటుచేసుకుంటుంది. దాన్ని పరిష్కారం చేయడం కోసం, సరైన యంత్రాంగాన్ని, విధానాల్ని మనం రూపొందించకపోతే, ఏర్పాట్లు చేసుకోకపోతే, ఈ మొత్తం భారమంతా పడేది పోలీసుల

మీద. ఎట్లాగైతే ఒక గోడలో మొత్తం బరువంతా కిందనున్నటువంటి రాళ్ల మీద, ఇటుకల మీద పడుతుందో, రాజ్యభారమంతా ఈ మొత్తాన్నీ మోస్తున్న పోలీసు యంత్రాంగం మీద పడుతుంది. ఎందుకంటే, ప్రభుత్వానికి సార్వభౌమత్వం అంటే చివరికి సమాజంలో ఎవరినైనాసరే అవసరమైతే శాసించే అధికారం ప్రభుత్వానికి ఉండాలి. ప్రభుత్వానికి, మనకి తేడా ఏమిటీ? ఒక సామాన్య పౌరుడికీ, రాజ్యానికి, మనిషికీ తేడా ఏమిటి? మిగతా సంస్థలకు తేడా ఏమిటి? ప్రభుత్వానికి తుది అధికారంగా సార్వభౌమత్వం ఉన్నది. సార్వభౌమత్వం అంటే మాటలతో అయ్యేది కాదు. తుదకు సార్వభౌమత్వం వెనకాల ఆ పిడికిలి ఉండాలి. తుదకు ఈ మాట చెల్లాలీ అంటే, నూటికి 90 సందర్భాలలో ఆ మాట మీద గౌరవంతోను, ఉమ్మడి అంగీకారంతోనూ చెల్లినా కూడా, అవసరమైతే చివరికి కొరడా ఝుళిపించాలి. ఆ కొరడా ఝుళిపించేటువంటి ఆ యంత్రాంగం కేవలం యూనిఫారం వేసుకున్న పోలీసులు కాబట్టి, మొత్తం భారమంతా అక్కడ పడుతుంది. అందునా తప్పించుకోవటానికి వీల్లేదు. మామూలు బట్టల్లో ఉంటే, ఎవరో తెలియదు. ఒక యూనిఫారం వేసుకోగానే ఎవరో అందరికీ తెలిసిపోతుంది. కాబట్టి దోషిగా చూపెట్టటం చాలా తేలిక.

రెండవది, ఈవేళ మనదేశంలో పాలనలో అత్యంత క్లిష్టమైన అంశాలు రెండు ఏమైనా ఉన్నాయా అంటే, ఒకటి, నగరాల్ని మనం ఎలాగ నిర్వహించాలి? ఇంత మౌలిక వసతులు, సాంకేతిక విజ్ఞానం, పెద్దఎత్తున వనరుల అవసరం, వనరుల లేమి, ఇవన్నీ ఉన్న నేపథ్యంలో ఇంత నగరీకరణ జరుగుతోంది. ఏ రకంగా నగరాలను మనం పాలించాలి? రెండవది, ఏరకంగా మనం చట్టాల్ని, శాంతిభద్రతల్ని కాపాడాలి? ఎందుకంటే, గ్రామీణ సమాజంలో అందరూ అందరికీ తెలిసినప్పుడు, కుటుంబ విలువలు గట్టిగా ఉన్నప్పుడు, నేనేమన్నా తప్పు చేస్తే మా నాన్నకు తెలుస్తుందేమోనన్న భయం సమాజంలో కట్టుబాట్లతో సమాజాన్ని శాసించినప్పుడు, పెద్దగా మీకు వేరే యంత్రాంగం అవసరం లేదు. కుటుంబమో, సమాజమో ప్రజల ప్రవర్తనని శాసించినాయి. కానీ ఇప్పుడు కేవలం సామాజిక కట్టుబాట్లు చాలవు.

ఇటీవల కాలంలో నాకు ఎక్కడో పోలీసు అధికారులు చెప్పారు. "సార్, ఈ మధ్య చైన్ స్నాచింగ్ గ్యాంగ్‌ని పట్టుకున్నాం సార్." ఎవరని అడిగాను. "ఐదు కిలోల బంగారం దొరికింది సార్ వాళ్ల దగ్గర. చాలా పక్కాగా చేస్తున్నారు. ఇంజినీరింగ్ స్టూడెంట్స్ సార్ వీళ్లందరూ" అన్నారు. నగరీకరణ జరిగినప్పుడు, ఎనానిమిటీ ఉన్నప్పుడు, ఎవరో ఎవరికీ తెలియనప్పుడు, సామాజిక కట్టుబాట్లు, కుటుంబం నుంచి వచ్చేకట్టుబాట్లు తప్పిపోయినప్పుడు, నేరాలు సహజంగా పెరుగుతాయి. ప్రత్యేకంగా భారతదేశంలో నేరాలు పెరగటం లేదు. నిజానికి మనదేశంలో మనకి ఉన్నటువంటి బీదరికంతో పోలిస్తే, నేరాలు ఇంకా తక్కువే. భయంకరమైన నేరాలు ఇక్కడ జరుగుతున్నాయని ఆధారాలు లేవు. కానీ ఖచ్చితంగా నేరాలు పెరుగుతాయి. ఒకపక్కన ఆకాంక్షలు పెరుగుతూ, దానికి తగినటువంటి అవకాశాలు లేనప్పుడు, సామాజిక కట్టుబాట్లు తొలగిపోయి దానికి ప్రత్యామ్నాయంగా ఈ రాజ్యాంగ వ్యవస్థలో కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేసుకోలేకపోతే, ఖచ్చితంగా నేరప్రవృత్తి పెరుగుతుంది, అరాచకత్వం వర్ధిల్లుతుంది. అది జరగకపోతే ఆశ్చర్యం. దానికి తగినటువంటి యంత్రాంగాలుగానీ, మార్పులుగానీ ఉండాలి. కాబట్టి కేవలం రాజ్యాంగం కోసం కాదు. ఈవేళ మన బిడ్డల భవిష్యత్తుని కాపాడుకోవాలంటే, మనం కొన్ని మార్పుల్ని తేవలసిన అవసరం ఉన్నది. అందుకే పరిపాలనా సంస్కరణల సంఘంలో ప్రధానంగా నాలుగు నివేదికలు నేనే తయారు చేశాను. 1) పాలనా సమాచార హక్కు 2) నిజాయతీ, అవినీతి, ఎథిక్ అండ్ గవర్నెన్స్ 3) స్థానిక ప్రభుత్వాలు. నేను జీవితమంతా పోరాడుతున్న అంశం. 4) పోలీసు సంస్కరణలు. ఇవి కీలకమైనవి. ఇవి అయిపోగానే రాజీనామా చేసి వచ్చేశాను. ఇక చాలు, మిగతావన్నీ మీరు చూసుకోండి, పరిపాలనలో గుమాస్తాను ఎక్కడ పెట్టాలి, ఉన్నతాధికారిని ఎక్కడ పెట్టాలి, ఇదంతా మీరు చూసుకోండని చెప్పి నేను వచ్చేశాను.

ఈ నేపథ్యంలో ఒకటి, ఖచ్చితంగా పోలీసుల సంఖ్యను పెంచాలి. పోలీసుల మీద ఖర్చు, లేకపోతే న్యాయవ్యవస్థ మీద ఖర్చు, అయ్యో, ఖజానాకు చాలా భారమయ్యే పనిఅనుకుంటే, అది చాలా మూర్ఖమైన పరిపాలన. ఇది చాలా తక్కువ ఖర్చు. ఈవేళ దేశంలో మొత్తంలో పోలీసు యంత్రాంగాన్ని తగినంత స్థాయిలో పెంచాలి అనుకుంటే, ఈవేళ మనకి లక్షమందికి

సుమారు 130 మంది పోలీసులు సగటున ఉన్నారు. వీళ్లలో మళ్లీ 40, 50 మందిని పనికిమాలిన పనుల్లో పెడుతున్నాం. ఎమ్మెల్యేగారి సెక్యూరిటీగానో, మరొకరి అహంకారాన్ని తృప్తిపరచటానికో. అది నిజమైన సెక్యూరిటీ కాదు. ఊరికే వాడి అహంకారం తృప్తిపరచటం కోసం. లేకపోతే ఎవరో ఒక నాయకుడనేవాడు దారిన పోతున్నాడని చెప్పి సెల్యూట్ కొట్టటానికో, వారి కోసం ట్రాఫిక్‌ని క్లియర్ చేయడానికో, ఇలా రకరకాలుగా మనం వృధాగా పెడుతున్నాం. కాబట్టి ఎఫెక్టివ్ పోలీసింగ్ కోసం ఉన్నవాళ్లు బహుశా, నూటికి కేవలం 40,50 మందే ఉంటారని నేను అనుకోవడం! ప్రపంచమంతటా కూడా లక్షకు 250మంది పోలీసులు సగటున ఉన్నారు. ఒక్కసారి అంతమంది సిబ్బందిని మనం పెంచలేకపోవచ్చు, కానీ ఎఫెక్టివ్ పోలీసింగ్‌కి, ఒకపక్కన సామర్థ్యాన్ని పెంచాలి, రెండోపక్కన సంఖ్యను పెంచాలి. ఇది ఖర్చు అనుకుంటే చాలా పొరపాటు.

**21వ శతాబ్దంలో ప్రతి జిల్లాలో మంచి ప్రమాణాల ఫోరెన్సిక్ సెంటర్‌ని ఏర్పరచటం అవసరం. సుమారుగా ఒక కోటిన్నర ఖర్చు పెడితే, కోటికి - రెండు కోట్లకి మధ్య ఖర్చు పెడితే ఫోరెన్సిక్ ల్యాబరేటరీ సాధ్యం. దాంట్లో డి.ఎన్.ఎ ఎనాలిసిస్ చేయలేకపోవచ్చు. అలాంటి రాష్ట్రాలలో ఉన్న సెంటర్లలో చేస్తే సరిపోతుంది.**

ఈవేళ దేశంలో ప్రభుత్వాలు పెడుతున్న ఖర్చు రోజుకు 9,000 కోట్ల రూపాయలు. గంటకు దాదాపు 400 కోట్ల రూపాయలు. నేను లోక్‌సత్తా ఉద్యమం ప్రారంభించినప్పుడు రోజుకి ప్రభుత్వ ఖర్చు 1500 కోట్లు అని చెబితే అందరూ నిర్ఘాంతపోయేవారు. ఇదేంటి, దేశంలో ఇంత డబ్బు ఖర్చుపెడుతున్నారా అని. 1500 కోట్లు, కేవలం 18–19 ఏళ్ల క్రితం. ఈవేళ 9000 కోట్లు అయింది రోజుకు. ఇది ఆషామాషీ డబ్బేమీ కాదు. ఒక్కరోజు ఖర్చయ్యే డబ్బు సద్వినియోగం చేస్తే, ఈ దేశంలో శాంతిభద్రతలు, ఇటు చట్టబద్ధపాలన, ఇటు సకాలంలో న్యాయం అందించడం కోసం మొత్తం అన్ని ఏర్పాట్లు చేయవచ్చు. డబ్బు ఒక్కటే సరిపోతుందని నేను అనటం లేదు. కానీ అది లేకుండా, ఇంధనం లేకుండా, అద్భుతాలు సృష్టించటం సాధ్యం కాదు. సమాజం నుంచి చట్టబద్ధపాలన కోసం వనరుల్ని కేటాయించాలనే స్పష్టమైన డిమాండ్ రావాలి. అంటే సమాజానికి అవగాహన కావాలి. తిట్టిపోయడం కాకుండా, పరిష్కారంలో సమాజం భాగం కావాలి. అందుకోసం వృత్తినైపుణ్యం ఉన్నటువంటి పోలీసు శాఖ నుంచి, న్యాయవ్యవస్థ నుంచి డిమాండు రావాలి. చర్చల్లో, ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకోవడం మన ఆనవాయితీ అయింది. పోలీసుల్ని అడిగితే, కోర్టులను తిడతారు, కోర్టులను అడిగితే పోలీసులను తిడతారు, ఇద్దరూ కలిసి ఇంకొకళ్లని తిడతారు. ఇలా వంకలు పెట్టే వ్యవస్థ – a system of alibis – ప్రతి వాళ్లు ఇంకొకళ్లని తిట్టిపోయడం లేదా ఇంకోడి మీద నేరం మోపడం, “నా వరకు నేను బ్రహ్మాండమండీ, మిగతావాళ్లు అందరూ దొంగలు”ని చెప్పుకోవడం ఈ దేశంలో సర్వసాధారణమై పోయింది. అది ఉపయోగం లేదు. We have to find the solution collectively.

ఇక రెండవది, ఫోరెన్సిక్ ల్యాబ్స్ ఎన్ని ఉన్నాయి? ఈ మధ్యకాలంలో కొంత మెరుగుపడ్డాయి. ఫింగర్ ప్రింటింగ్ అది కూడా జిల్లాల్లో చేయగలుగుతున్నామని పోలీసు అధికారులు అంటున్నారు. సంతోషం. కానీ నిజానికి నాకు తెలిసినంతవరకు, ఎఫెక్టివ్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీస్ సరయిన నేరపరిశోధన కోసం ప్రతి జిల్లాలో ఈవేళ కూడా లేవు. దేశం మొత్తం మీద మూడు సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీస్ ఉన్నాయి. ఒక పదిహేను రాష్ట్రాల్లోను, మరికొన్ని ఉపప్రాంతాలవారీ రేంజ్ సెంటర్లలోను పరిమితమయిన ఫోరెన్సిక్ కేంద్రాలున్నాయి. 21వ శతాబ్దంలో ప్రతి జిల్లాలో మంచి ప్రమాణాల ఫోరెన్సిక్ సెంటర్‌ని ఏర్పరచటం అవసరం. సుమారుగా ఒక కోటిన్నర ఖర్చు పెడితే, కోటికి – రెండు కోట్లకి మధ్య ఖర్చు పెడితే ఫోరెన్సిక్ ల్యాబరేటరీ సాధ్యం. దాంట్లో డి.ఎన్.ఎ ఎనాలిసిస్ చేయలేకపోవచ్చు. అలాంటి రాష్ట్రాలలో ఉన్న సెంటర్లలో చేస్తే సరిపోతుంది. ఈ కంప్యూటర్ యుగంలో అదేమీ అంత పెద్ద సమస్య కాదు. కానీ మిగతా పరిశోధనలన్నీ కూడా స్థానికంగా సాధ్యం. బ్రాడ్ బ్యాండ్ కంప్యూటర్ కనెక్షన్‌తో డేటా అంతా కూడా ఒకచోట ఇవ్వడం అసాధ్యం కాదు. ఆ పోలీస్ స్టేషన్‌లో వెంటనే నేరాన్ని పరిశోధించలేకపోయినట్టయితే, ఏ రకంగా మనం శాంతిభద్రతల్ని కాపాడతాం? ఏ రకంగా నేరాలను పరిశోధన చేయగలుగుతాం?

నేరస్తుడేమో ఆగమేఘాల మీద వెళ్లిపోతున్నాడు, కొత్త టెక్నాలజీని వాడుకుంటున్నాడు. అందునా సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతోంది. ఎందుకంటే, there is market demand for criminals in our country. నేరస్తుడు లేకపోతే, నేరస్తుల్ని సృష్టించుకోవాల్సిన అవసరం వస్తుంది ఈవేళ. ఎందుకంటే, నేరగాడు ఈ సమాజంలో అప్రకటిత న్యాయమూర్తి. సామాన్యునికి న్యాయమందనటువంటి సమాజంలో ఒక చిన్న ఆస్తి తగాదానో, మరో గొడవో అయితే, మీ దగ్గరికో, నా దగ్గరికో ఎవరైనా తెలిసిన వాళ్ల బంధువు వస్తే, "ఎందుకయ్యా గొడవ, మళ్లీ కోర్టులకు పోతే డబ్బులు పోతాయి, మరో పదేళ్లు పడుతుంది, తల ప్రాణం తోకకొస్తుంది, అయితే వదిలేసుకో, లేదంటే వాడికి చెబుతాము, వాడికి పదివేలో, ఇరవై వేలో ఇచ్చి వాడితో పనిపూర్తి చేయించుకో" అని చెబుతాము. Because we are looking for rough and ready justice to settle disputes. కాబట్టి మనకి ఈ సత్వర న్యాయం లేకపోయినట్టయితే, వేగంగా నేరపరిశోధన లేకపోయినట్టయితే, సామర్థ్యం లేకపోయినట్టయితే, నేరస్తునికి అన్ని వనరులుండి, అదుపుచేసేవానికి ఏ వనరులూ లేకుండా ఉంటే, ఊరికే ఆ లాఠీతోనూ, చట్టాలతోనూ మాత్రమే చాలా అద్భుతాలు జరుగుతాయి అనుకుంటే అది చాలా పొరపాటు. అదృష్టంకొద్దీ ఈ దేశంలో తుపాకులు నేరస్తులకు అందకుండా చేశాం. కొన్ని తుపాకులు ఉన్నా కూడా, మన సమాజంలో అమెరికాలో లాగా 30 కోట్ల తుపాకులు ఈ దేశంలో లేవు. అదొక్కటే మనదేశంలో చేసిన మంచి పనులలో ఒకటి. కానీ అది చాలదు.




మూడోది, సిబ్బంది నియామకం. ఆర్మ్డ్ రిజర్వులో పోలీసు కానిస్టేబుల్స్‌ని నియమించటం అవసరం. నేను అర్థం చేసుకోగలను. ఎందుకంటే, శాంతిభద్రతలను కాపాడాలంటే, Riot Police, అవసరమైనప్పుడు వారి పైఅధికారులు ఇచ్చేటువంటివారి ఆదేశాలకి లోబడి, you have to use force when the situation warrants it. కానీ మిగిలిన సందర్భాలలో మీకు కావలసింది బుర్రతో పనిచేసేవాళ్లు. ఆత్మగౌరవం ఉన్నవాళ్లు. అధికారం ఉండి, బాధ్యతతో మెలిగేవాళ్లు. You have to have only officer recruitment. ఎ.ఎస్.ఐ స్థాయిలో పోలీసు అధికారులని రిక్రూట్‌మెంట్ చేయటం అవసరం. నేరపరిశోధనలో కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ ఆపేసి, మనం ప్రతి పోలీసు అధికారినీ అధికారిగా గుర్తించకపోతే, చట్టబద్ధ పాలన సాధ్యం కాదు. బ్రిటన్‌లో అయితే, అమెరికాకు పోతే పోలీసులని గూర్చి 'ఆఫీసర్' అనే పదాన్ని వాడతారు. ప్రతి పోలీసు సిబ్బందినీ అధికారిగానే గౌరవిస్తారు. ఆ ఆత్మస్థైర్యం, ఆ ఆత్మగౌరవం, సమాజంలో గౌరవం, ఆ వృత్తినైపుణ్యం, ఆ శిక్షణ, ఆ స్థాయి లేకపోతే నేరపరిశోధన సాధ్యం కాదు. They cannot hold people to account. They cannotenforce order. We have to change the recruitment policy. డీ మిలిటరైజేషన్, డీ సెంట్రలైజేషన్ అని రెండు అద్భుత భావనలున్నాయి. You cannot have a centralized police force for all functions. Centralization in two ways -horizontal and vertical - can not promote efficacy or accountability. కొందరు మిత్రులు పోలీసు సంస్కరణలు అంటే డి.జి.పి నియామకం, ఆయనకి మూడేళ్ల పదవీ కాలం మాత్రమే అనుకుంటున్నారు. అది వట్టి భ్రమ. దేశంలో ప్రతి సంస్థ తనకి భద్రత కావాలని, ఇతరులకి సంస్కరణలు కావాలని కోరుకుంటుంది. ఎన్నికల కమిషన్ ఏమంటుందీ, రాజ్యాంగబద్ధంగా మా పదవులకి రక్షణ ఇవ్వండి, నియామకాలు మాత్రం ఇప్పటిలాగా చేయండి, మేమందరమూ పైరవీలు చేసుకుంటాం అని. ప్రతి సంస్థ ఇలాగే సర్వాధికారాలు కోరుకుంటున్నది. జవాబుదారీతనం తనకి అవసరం లేదు, కానీ ఇతరులకి అవసరం అనుకుంటున్నది. అన్ని వర్గాల ప్రజలు కూడా దీన్ని సంస్కరణగా భావిస్తున్నారు. రాజకీయమంటే మనకున్న ద్వేషం వల్ల రాజకీయాన్ని ఎలా ప్రక్షాళన చెయ్యాలో తెలియకే, రాజకీయం బయట ఎవరు ఉన్నా, వాళ్లంతా మంచివాళ్లు అనుకుంటున్నాం.

సుప్రీంకోర్టు కావచ్చు, ఎలక్షన్ కమిషన్ కావచ్చు, అధికార యంత్రాంగం కావచ్చు, వాళ్ల పరిమితులు వారికున్నాయి. You cannotcreate in a democratic society with unaccountable authority, particularly when they have power to useforce. Accountability, Autonomy, Efficacy and Flexibility and Decentralization - they all have to go together. నేను ప్రకాష్ సింగ్ గారితో

మొదటినుండీ వాదిస్తున్నాను. స్థానిక పోలీసింగ్‌ను వేరు చేయడానికి మీరు ఒప్పుకోండి. పెట్రోలింగ్, ట్రాఫిక్, చిన్న నేరాలు ఇవన్నీ ఎందుకండీ డీజీపీ చేతుల్లో. వాటిని స్థానికంగా అప్పచెబుదాం. నేరపరిశోధనని వేరు చేయండి శాంతిభద్రతల నుంచి. రెండింటికీ మధ్య సంబంధం ఉండనొచ్చు కానీ, మన జీవితం అవిభాజ్యం. పాలనలో ప్రతి రంగానికీ మరో రంగంతో సంబంధం ఉంది. అందుకని మొత్తం అన్నీ ఒకే చేతుల్లో పెడతారా? Establishment mechanism of coordination.But don't create a monolithic authority and then ask for independece. That is a disater for the country. నేను పోలీసులకి అటానమీ కావాలని గట్టిగా వాదిస్తుంటే, మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం.ఎన్ వెంకటాచలయ్య గారు నాతో అన్నారు, "జయప్రకాష్ గారూ! మీరు జాగ్రత్తగా ఆలోచించాలి. We live in system of compensatory errors. ఒక చోట వ్యవస్థలో ఒకడు చేసే తప్పులకు, మరొకచోట మరొకడు చేసే తప్పులే పరిష్కారాలు అవుతున్నాయి,We live in system of compensatory errors. కాబట్టి చిక్కుముడి విప్పాలంటే, సమగ్రంగా చూడకుండా, మనం భూతద్దం నుంచి ఒక్క దాన్నే చూసి పరిష్కారం వస్తుందనుకుంటే ప్రమాదాలొస్తాయి జాగ్రత్త సుమా" అని హెచ్చరించారు.

If you really want police reforms, you have to examine them in a comprehensive manner from the citizens' points of view. There are areas where the politician will have to play a rolewhether youlike it or not. There are areas where he should not be allowed to play a role. ఎంతో అనుభవమున్న కొందరు మిత్రులు చెబుతుంటారు. నేరపరిశోధనలో politicians or bureaucrats have no role in whatsoever. If dispensing justice hasto be independent, the gathering evidence is a part of dispensing justice, it has to be independent. It hasto be totally impervious to any kind of interference. కానీ శాంతిభద్రతలో అలా రాజకీయం ప్రమేయం లేకుండా వ్యవహరించటం సాధ్యం కాదు. తెలంగాణ ఉద్యమంలో యువతతో వ్యవహరించే పద్ధతి వేరు, ఒక మతకలహంలో తీరు వేరు, రాజకీయంగా ప్రజల ఉద్యమాలను చూసే తీరు వేరు. అన్నిటికీ ఒకే మందు వాడతానంటే ప్రమాదకరం. There has to be political supervision. నేరపరిశోధనకి, శాంతిభద్రతల నిర్వహణకి మధ్య మౌలిక వ్యత్యాసం ఉంది. అందుకే నేరపరిశోధనని, శాంతిభద్రతలని ఒకే సంస్థ చేతుల్లో పెట్టి, ఆ రెండు అంశాలనీ ఒకే తీరున చూసి, అలాంటి కేంద్రీకృత పోలీసు నిర్వహణలో రాజకీయ ప్రమేయమే ఉండకూడదనుకుంటే అది ప్రమాదకరమయిన ఆలోచన. Let us not delude ourselves. Let usbuild a credible system which is practical, and which reconciles the conflicting interests. It will not workotherwise. Let us segregate the police functioning as much as possible. Traffic police ట్రాఫిక్ చిన్న అంశం అని చులకన చేయటం లేదు. కానీ దాన్ని నేరపరిశోధనతో కలపటం వివేకం కాదు.

**సంవత్సరానికి సుమారుగా ఒక కోటిన్నర కేసులు, రెండు కోట్ల కేసులు పరిష్కారం అయిపోతున్నాయి. కాబట్టి రెండు సంవత్సరాల కాలంపాటు కొత్త కేసులు రాకపోతే, అన్ని కేసులూ పరిష్కారం అయిపోతాయి.**

ఇంతటితో చాలదు, న్యాయవ్యవస్థలో మార్పులు కావాలి. మూడు కోట్ల కేసులు ఈ దేశంలో అపరిష్కృతంగా ఉంటే, చాలామంది పెండింగ్ కేసులు అని గొడవ పెడుతున్నారు. In what way is traffic maintenance the function of highly trained, sophisticated policeinvestigators? సంవత్సరానికి సుమారుగా ఒక కోటిన్నర కేసులు, రెండు కోట్ల కేసులు పరిష్కారం అయిపోతున్నాయి. కాబట్టి రెండు సంవత్సరాల కాలంపాటు కొత్త కేసులు రాకపోతే, అన్ని కేసులూ పరిష్కారం అయిపోతాయి.

The problem is not really pendency alone. Of course pendency is a challenge. That is a deeper problem. There are missing cases. Just as there are missing girl children in India, there are missing cases. Millions of cases never come to police station or court because people have no faith in our justice system. They think, the trouble they have

to go through is much greater than the benifit they derive from going to court. Therefore they either suffer silently swallowing injustice or take recourse to illegitimate extra-legal means- give a bribe or go to a muslce man or a goonda, beat up people or use influence, to get rough and ready justice. మనలో చాలామంది ఆ పనిచేస్తున్నాం. బంబాయి నగరంలో ఒక సెషన్స్ జడ్జి, మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్. ఆయన కుటుంబం 30 లక్షల రూపాయలు ఎవరికో అప్పు ఇస్తే, ఆ అప్పు తీసుకున్నవాడు ఎగ్గొట్టేశాడు. మనదేశంలో కోర్టు కెళ్తే ఏమవుతుందో న్యాయమూర్తిగా ఆయనకు తెలుసు. అందుకని బంబాయిలో మాఫియా ముఠాలున్నాయి గదా, ఆ భాయీలను ఎవరినో ఆశ్రయించాడాయన. ఆయన ఖర్మకొద్దీ ఆ రాడ్ బాగోజెవిచ్‌లాగా అప్పుడు పోలీసువాళ్లు ఆ మాఫియావాడ్ని ఆర్గనైజ్డ్ క్రైం కింద నిఘాలో పెట్టారు. న్యాయమూర్తి మాఫియా వాళ్లతో మాట్లాడిన మాటలు ఫోన్‌లో రికార్డయ్యాయి. తర్వాత ఆయన ఉద్యోగం పోయింది. ఏడాది క్రితం ఆ క్రిమినల్ కేసులో ఆ జడ్జిని నిర్దోషిగా నిర్ధారించారు! ఎందుకంటే కోర్టులు అర్ధం చేసుకున్నాయి, గతిలేక మాఫియాని ఆశ్రయించాడని. If a sitting DistrictJudge, a Sessions Judge who has the power of life and death over people, who could sentence a personto death, is compelled to take recourse to mafia to get justice, then how can other people get justice?We are all victims of a vicious cycle. ఇక్కడ మన సమస్య ఇలా న్యాయవ్యవస్థ దగ్గరకే రాని కేసుల్లో చట్టబద్ధ పాలన ద్వారా న్యాయం అందించటం ఎలా అని! LN Misra మర్డర్ కేసే మనకు 40 ఏళ్లు పడితే, రాజీవ్ గాంధీ హత్య కేసులో శిక్ష పడటానికి 8 ఏళ్లు పడితే, ఇక సామాన్యుల సంగతేమిటి? ఆ తర్వాత అప్పీళ్లన్నీ పూర్తయి, ఇటీవలనే హంతకులకి శిక్ష అమలయింది. If a Prime Minister’s murder take such long time in our Judicial process, how can a simplecase get a hearing? అందుకనే నేను చాలా ఏళ్లు పోరాడి స్థానిక న్యాయాలయాల చట్టం కోసం ప్రయత్నం చేశాను. Speedy justice through summary procedure for simple cases by a due process, with lawyers present. క్రిమినల్ కేసులు అయితే, ఒక సంవత్సరం శిక్ష దాకా, సివిల్ కేసుల్లో పరిమితి లోపల ఆ కోర్టులు విచారిస్తాయి. ఒక అప్పీలు ఉంటుంది. కానీ చట్టం వచ్చినా దాని ఫలితాలు సామాన్య ప్రజలకి అందలేదు. అమాయకత్వంతో నేననుకున్నాను- ఈ దేశంలో సరైన చట్టం, సరైన వ్యవస్థలు ఏర్పాటు చేస్తే, వెంటనే పనులు జరిగిపోతాయని. కానీ ఏ హైకోర్టులయితే దాన్ని పాటించాలో వాళ్లు ఒప్పుకోవటం లేదు. ఎందుకంటే, హైకోర్టులో కావలసింది వాళ్ల లాయర్లు, వారి భవిష్యత్తు తప్ప ఈ దేశంలో కక్షిదారులు, లేకపోతే నేరాలకు గురైనవాళ్లు కాదు. స్థానిక న్యాయాలయాలని పూర్తిగా హైకోర్టు అధీనంలోనే పెట్టినా, ఉన్నత న్యాయస్థానాలనే వాటి ఏర్పాటుని అడ్డుకుంటున్నాయి!




It is all about lawyers. కేసులన్నీ సులభంగా తక్కువ ఖర్చుతో, స్థానికంగా పరిష్కారమయితే హైదరాబాద్‌లో లాయర్ల ఆదాయం పోతుందన్న ఆందోళన తప్ప వేరే కారణం లేదు! నిజానికి స్థానిక న్యాయాలయాలని రాజకీయ నాయకత్వం అడ్డుకోవటం లేదు. 2009లో ఈ చట్టం వచ్చింది. ఈనాటికి 5000 కోర్టులు ఏర్పడాల్సింది. కానీ కేవలం 170 కోర్టులు వచ్చాయి. ఉదాహరణకి, ఈ దేశంలో ఈవేళ మహిళ భద్రత అన్నది చాలా ఆందోళన కలిగించే అంశంగా ఉంది. పట్టణ ప్రాంతాలలో అందరికీ మనసుల్లో చాలా బాధగా ఉంది. మహిళల భద్రతని స్థానిక న్యాయాలయాలకు అప్పగిస్తే రక్షణ కల్పించవచ్చు. హత్య, మానభంగాలు జరిగేదాకా ఆగితే, అనర్థాలు కొనసాగుతుంటాయి. రోజూ మహిళలు మన రోడ్ల మీద, బస్సుల్లో, రైళ్లలో, కాలేజీలలో, ఆఫీసుల్లో ఎన్నో అవమానాలని, వేధింపులని ఎదుర్కొంటున్నారు. అలాంటివి జరగ్గానే చిన్న శిక్ష వెంటనే పడితే మహిళకి రక్షణ కల్పించే వాతావరణం ఏర్పడుతుంది. పాతకాలంలో సామెత ఉన్నది కదా! కొడుకు హత్య చేసి జైలుకి పోతే, కన్నతల్లి కన్నీళ్లతో పరామర్శించడానికని వెళితే, వాడు చెవి కొరికాడని. “ఎందుకురా నన్ను చెవి కొరికావు అని అడిగితే, తోటకూర కోసిన్నాడే నన్ను ఆపితే, ఈ సమస్య ఉండేది కాదు గదా” అన్నాడట వాడు. తోటకూర దొంగతనం చేసుకొస్తే, బాగా చేశావురా, పక్కింట్లో తీసుకొచ్చావు అన్నావు నీవు. ఆ తర్వాత పెన్ను దొంగతనం చేశాను, ఆ తర్వాత పుస్తకం దొంగతనం చేశాను, అన్నీ బాగున్నాయని అన్నావు నీవు. ఆ తర్వాత వేయిరూపాయలు లాక్కొచ్చాను. బాగుందన్నావు. కొంచెం బంగారం లాక్కొచ్చాను. బాగుందన్నావు. చివరకు హత్య

చేశాను నేను. ఇప్పుడు వస్తే లాభమేమిటమ్మా! అన్నాడట. అందుకే బ్రోకెన్ విండో సిండ్రోమ్ అంటాం. బ్రాటన్, న్యూయార్క్ పోలీసు కమిషనర్ ప్రతిపాదించారు. చిన్న నేరాలు అదుపు తప్పిపోయినట్టయితే, నేరసంస్కృతి, అరాచకత్వం ప్రబలిపోతాయి. చిన్న నేరాలకి ఏమీ శిక్ష లేకపోతే, ఆడపిల్లల్ని అవమానించి, భుజం తాకి, చేయిపట్టుకుని నోటికొచ్చినట్టు మాట్లాడినా కూడా వాడికి శిక్షపడుతుందున్న భయం లేకపోతే, క్రమక్రమంగా ఆ నేరప్రవృత్తి సమాజంలో పెరిగిపోతే, భయంకర నేరాలు పెరిగిపోతాయి. నేరసంస్కృతి పెరిగితే ప్రతి మనిషికీ ఒక పోలీసును పెట్టడం ఈ ప్రపంచంలో ఎక్కడా సాధ్యం కాదు. You have to restore culture of rule of law - and there they have to be local courts to take care of the large number of small cases which can be settled quickly. There has to be complete integration between the local police station, local crimes, and these local courts and prosecution. Then you create a culture of rule of law, and then you can prevent many bigger crimes. And segregate serious crimes and handover to an autonomous professional agency. మీరు ఆ సిబీ–సిఐడీ అనండి, ఇంకోటనండి, instead of merely creating a mechanism by which you ask and then they come in, youmake it mandatory that a crime of a certain magnitude, you can decide, professionals can decide whichautomatically go to them and that body is independent, totally autonomous, but accountable by othermeans, not to the politician, not to the traditional police forces.

ఈ mistrust of police is a very dangerous thing. మనదేశంలో ఒకపక్కన పోలీసోడంటే భయం, మరోపక్కన వరంగల్‌లో యాసిడ్ పోస్తే పోలీసోళ్లే వాన్ని కాల్చిరావాలని కోరిక. మూడోపక్కన పోలీసు వాళ్ల ఎదురుగా మీరు సాక్ష్యం చెబితే, స్టేట్‌మెంట్ ఇస్తే, కన్ఫెషన్ చేస్తే, ఇటీజ్ నాట్ అడ్మిసబుల్ ఇన్ ది కోర్ట్ ఆఫ్ లా. మరి తుపాకీ పెట్టి కాల్చే అధికారం ఇస్తిరీ, లాఠీ పెట్టి కొట్టే అధికారం ఇస్తిరీ, యాసిడ్ పోస్తే చట్టవిరుద్ధంగా కాల్చేయమని చెప్తుంటివీ, వాడు కాల్చేస్తే హీరో అంటుంటివీ, మరి నిజంగా నేరపరిశోధన చేస్తే, వాడి దగ్గర సమాచారం రాబడితే, కన్ఫెషన్ రాబడితే, కన్ఫెషన్ చెల్లదంటుంటివి. ఆ తర్వాత లాయర్‌ను పెట్టుకుని, వాడికి డబ్బులిచ్చి, వాడువీడు చెప్పిన తర్వాత, యువరానర్, వాళ్లు తన్నారు, కొట్టారు, నాకు తెలియకుండా నాతో సంతకం పెట్టించారు అని అంటే అయిపోతుందంటివి. How can you enforce the law then? అందుకే ఎ.ఆర్.సిలో నేను చాలా స్పష్టంగా ప్రతిపాదించాను. లెట్ దేర్ బీ సేఫ్‌గార్డ్స్. ఈవేళ సీసీ కెమేరాలు పెట్టచ్చు, రికార్డు చేయొచ్చు.

**చిన్న నేరాలు అదుపు తప్పిపోయినట్టయితే, నేరసంస్కృతి, అరాచకత్వం ప్రబలిపోతాయి. చిన్న నేరాలకి ఏమీ శిక్ష లేకపోతే, ఆడపిల్లల్ని అవమానించి, భుజం తాకి, చేయిపట్టుకుని నోటికొచ్చినట్టు మాట్లాడినా కూడా వాడికి శిక్షపడుతుందున్న భయం లేకపోతే, క్రమక్రమంగా ఆ నేరప్రవృత్తి సమాజంలో పెరిగిపోతే, భయంకర నేరాలు పెరిగిపోతాయి.**

There are mechanisms available. అవన్నీ పెట్టండి. but trust the police officer, give the power, an authority, trust and holding take out. If they abuse power, then holding take out. hether a terrorist offence orconfession of a murderer, if you do not trust, then take hold on take out. You are forcing public officerto violate the canons of law. You have to make up the mind. The society must make up our minds. Doyou want the effective law that can protect the society, and then ask the police officials to function within the four corners of the law or do you have a very restrictive law where if we really empowered adequately, therefore they always trangress the law, abuse the process of law in order to get the results in short term. You have to make up our minds. If you are protecting the nation from the terrorists or getting confession from a murderer. I personally believe that confessions cannot be the mechanisms by which you can take convictions. In India almost the only mechanism by which you get convictions is confession in most cases. Where there are no confessions at least some years ago, the records showthat the conviction rate is 6%, if I am not mistaken. But this confession is not allowing them, then this counrty is not safe.

మాలిమత్ కమిటీ.. ఆ రిపోర్టుని నేను చాలా సమగ్రంగా అధ్యయనం చేశాను. మనదేశంలో ఆ పార్టీ వాడు పెట్టాడు కాబట్టి, ఈ పార్టీ వాడు ఆపేయాలి. మన మూర్ఖత్వం. కానీ చాలా బ్యాలెన్స్‌డ్‌గా, మెచ్యూర్డ్‌గా ఆ కమిటీ రిపోర్టు ఇచ్చింది. సివిల్ కేసు అయితే, prepondece of evidence అంటున్నాం. క్రిమినల్ కేసులయితే, beyond reasonable doubt అంటున్నాం. that is too high a standard, this is too low a standard. మధ్యలో ఇంకోటి పెడదాం, if the judge is convinced, it is true. If the judge has conviction, it is true. Then, there must be conviction possible. ఆ standard కొంచెం మార్చాలి. Burden of proof standard మార్చాలి అని ప్రతిపాదించారు. అలాగే it is not the judge's role tomerely play as an empire in an adversial system. మీరుమీరు తన్నుకోండయ్యా, న్యాయం మాకు అక్కర్లేదు, అక్కడ సందర్భాన్ని బట్టి, మనస్సును బట్టి చెప్పేస్తాను అంటే లాభం లేదు. You have an obligation to seek the truth actively that's what the principle is thus you may not go entirely inquisitorial system , but somewhere in between, even the social realities, and the expectations of the people, we cannot forever pretend these problems don't exist. This is not abuse of the human rights, actually protection of human rights.If you don't allow to this leway, you are guaranteeing that the only way people get some kind of rough and ready justice through goondas or through abuse of process of law. This does not enhance thehuman rights, actually diminishes the human right integrity. We have to make it clear. There must beoth political will and social consciousness.




Finally, last two items. ఇన్ని చేసినా కూడా, the power of policing is the ultimate power, it is the greaterpower than normal authority. The true real powers in society, in government are a) the power ofmoney, either a banker, a fellow who is disbursing the money, that is the real power, you allocateresources as you please or as your consciousness dictates or as your judgement compels you to do.b) the power of Dhanda. There is no power greater than these two, all other things about only car,phone, peon and the light. They don't matter. Therefore, the power of Dhanda is abused, then the society is helpless. Rogue police force is far more dangerous than politically controlled police force.Therefore, when you ensure autonomy, how do you ensure there is no abuse of authority. I was inSouth Wales to study this a decade ago. I was astonished to notice that layer upon layer of accountabilitythey created. Because they understood that this power is inherently proned to abuse. One personis abusing enough the Sharif in United States were along to themselves complete power within the boundaries and so many cases of Sahrief becoming villans in Hollywood for instance. So inherentlyprone to abuse. మన తల్లిదండ్రులకు కూడా అంతే, పిల్లలను కొట్టే అధికారం మనకుంటే, పిల్లలను చావగొట్టే తల్లిదండ్రులు కూడా ఉన్నారు. నిర్దాక్షిణ్యంగా. That is human nature.

Therefore, they have to be, I don't want to go in detail, they have to be credible means of accountability,not even one layer, more than one layer. Then we are talking, then we are protecting the society,then we are making the police more efficicent and accountable, effective and accountability.

The last item, ఇవన్నీ చేసినా కూడా, ఇవాళ నేరస్తుడే రాజైనప్పుడు, రాజే నేరస్తుడవుతున్నప్పుడు, if political transformation does not take place adequetely, merely because institutionally created bull-walks against abuse of authority, you cannot protect society. At the end of the day, there is no greater solution than better politics. But that is a different story. I am an optimist. I believe things are getting better because we are now starting from roof tops. I believe step by step institutional mechanisms be created. In the past 15, 16, 18 years, I have been privileged to be associated with quite of significant changes. I have the privilege to bring in this country about Seven major Laws or big policy changes and Three Constitutional Amendments, They were no mere enough. A lot more needs to do, but it is not the pears

day to stagnate. We are trying to improve things as a society. Sometimes by compulsion, sometimes conviction, sometimes by combination of both, sometimes because of political wisdom, sometimes because of external persuation, whatever, we are slowly but steadily getting things done.




**ఓ మంత్రికి ప్రధానమంత్రి అంటే ద్వేషం ఉంటే, కోపం ఉంటే, పోటీ ఉంటే, ఆయన నీ మీద కోపం ఉంది కాబట్టి, నేను ఒప్పుకోవడం లేదు అనరు. ప్రధానమంత్రిగారు! మీరు చేపడుతున్న చర్య వల్ల సామాన్య ప్రజలకు చాలా అన్యాయం జరుగుతుంది, నా గుండె కరిగిపోతుంది వాళ్ల కోసం, బీదలంతా కూడా నాశనమైపోతారు, కాబట్టి నా కన్నీళ్లతో వ్యతిరేకిస్తున్నాడంటాడు.**

ఓటరు రిజిస్ట్రేషన్ చాలా మేరకు 20 ఏళ్ల క్రితంతో పోలిస్తే, ఈవేళ చాలా ఇంప్రూవ్ అయింది. ఇంకా చేయాలి. EveryElection Commission is keep shouting at them. సిగ్గుందా మీకు, ఇంకా చేయొచ్చు కదా అని. But we are much better than what we were at 20 years ago. నేరస్తుల వివరాలు బైటపెట్టటం ఈ రాష్ట్రంలో నేను చేసిన పోరాటంతోనే ప్రారంభమైంది. ఆ తర్వాత అన్ని పార్టీలూ కలసి మేము చచ్చినా ఒప్పుకోమని అంటే, ఆ చట్టం వచ్చేదాకా పోరాడి, సుప్రీంకోర్టుకి మళ్లీ వెళ్లి ఆర్డినెన్స్‌ని తిరస్కరించి, ఫైనల్‌గా ఫలితాన్ని సాధించాం. I got a most satisfaction. అలాగే రాజకీయ పార్టీల వివరాలకి వెళితే తెహల్కా కుంభకోణం నేపథ్యంలో we got an exceptional law. One of the finest laws in the world We created a window for politcal funding through legitimate means with adequate incentive for the donor. అమెరికాలో ఇలాంటి చట్టం ఉంటే, ఆ దేశంలో ఆ రాజకీయ సంక్షోభం సమసిపోతుంది. మనదేశంలో మరింత తీవ్రమైన సంక్షోభం. ఓట్లు కొనడం మన సమస్య, ఎన్నికల నిధులు కాదు మన సమస్య. ప్రచారం కాదు మన సమస్య, పార్టీని నడపటం కాదు మన సమస్య, ఓట్లు కొనడం సమస్య. దానికి పరిష్కారాలు ఇవి చాలవు. దానికి వేరే పరిష్కారాలు చూడాలి. కానీ one very big solution is already in place by law. Local courts for instance. Right to Information Act. I was privileged along with Aruna Roy to get that law enacted. I drafted every one of those things along with Aruna. Infact I was given the veto power. Because of my insistence 31 changes were brought about in the thoughts make it a practical one. An impossible ideal that makes the executive dysfunctional is no good. We have understood the problems of the executive from the government and we haveto ensure the citizens' rights must bring a balance. One of the fight at that time was - మీరు కేబినెట్‌లో ఏమి మాట్లాడుతున్నారో కూడా బైటపెట్టాలని చెప్పి అని ఒక పెద్ద ఒత్తిడి వచ్చింది. నేను చెప్పాను, transperency is not nakedness. కేబినెట్‌లో ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు ఎవరు మాట్లాడినా ప్రతిదీ బైటికి రావాలని చెప్పి అంటే, దేశంలో పరిపాలన సాగదు, స్తంభించిపోతుంది. ఓ మంత్రికి ప్రధానమంత్రి అంటే ద్వేషం ఉంటే, కోపం ఉంటే, పోటీ ఉంటే, ఆయన నీ మీద కోపం ఉంది కాబట్టి, నేను ఒప్పుకోవడం లేదు అనరు. ప్రధానమంత్రిగారు! మీరు చేపడుతున్న చర్య వల్ల సామాన్య ప్రజలకు చాలా అన్యాయం జరుగుతుంది, నా గుండె కరిగిపోతుంది వాళ్ల కోసం, బీదలంతా కూడా నాశనమైపోతారు, కాబట్టి నా కన్నీళ్లతో వ్యతిరేకిస్తున్నాడంటాడు. అది వెంటనే బైటపడిపోతే, పరిపాలన నడవదు. దేశం నాశనం అయిపోతుంది. We have a right to know what they have decided, why they have decided, but not what they have said, when they have said. ఆ గుంభనం లేకపోతే పరిపాలన నడవదు. ఇట్లా 31 మార్పులు including the appointment of Commissioners, it was on my insistence that there must be a Committee with Cheif Justice being amember. Prime Minister అన్నారు, "జయప్రకాష్ గారూ, మీరు చూస్తున్నారు గదా ఇప్పటికే జ్యుడీషియరీతో గొడవలేమవుతున్నాయో, దీన్లో వాళ్లని వదిలేయండి. ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడు, మరొక మంత్రిని ఉంచితే సరిపోతుంది'' అని. సరే వదిలేశాను. So, Right to Information Act వచ్చింది. Then 2G Spectrumలో అందరినీ అరెస్టులు చేయాలి, జైలుకి పంపించాలి అని అంటే, I insisted అది జరిగితే జరగనివ్వండి, కొంతకాలం పడుతుంది, but much more important రేపొద్దున వందల కోట్లు లంచాలిచ్చినా కూడా,

నా లంచం పోతుంది, నాకు వచ్చిన ఫలితం పోతుంది, వ్రతం చెడ్డా, ఫలితం దక్కదనే భయం కలగాలంటే లైసెన్సులు రద్దు కావాలని గట్టిగా పోరాడింది నేను. సుప్రీంకోర్టుకి వెళ్లి పోరాడితే 122 లైసెన్సుల్ని, ఈ దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా క్యాన్సిల్ చేశారు. అదే ఇప్పుడు కోల్ మైన్స్‌కి కూడా వర్తించింది. It is a big institutional change in natural resources allocation. There must be competition and choice, you can't simply allocate as you please అని చెప్పింది. So things are becoming better, not worse. 91st Amendment మంత్రివర్గ సభ్యుల సంఖ్యను కుదించటం కావచ్చు, లేకపోతే Anti-defectionను Tighten చేయటం కావచ్చు, దాంట్లో కూడా ఇబ్బందులున్నాయి. but it is a huge step forward. లేకపోతే ఇవాళ్టికీ ఎన్నికలకు, ప్రభుత్వానికి సంబంధం ఉండేది కాదు అసలు. ఇష్టం వచ్చినట్టు కొనడం, అమ్మడమే అయిపోయేది. అలాగే మంత్రివర్గం మన రాష్ట్రంలో చూశాం. 90 మంది ఉన్నారు ఒకప్పుడు. యూపీలో 98 మంది మంత్రులు ఉన్నారు. ఒకప్పుడు మేఘాలయలో 46మంది ఎమ్మెల్యేలు ఉంటే, 44గురు మంత్రులు ఉన్నారు. మంత్రులు కానివారు ఎవరా అంటే స్పీకర్, డిప్యూటీ స్పీకర్. నిజంగా. కాబట్టి these perversions are inevitable అందుకనే, 91st Amendment. It was the struggle that over years it took me to persuade people, because they agreed, ultimately they who did it. 97th amendment. All my life fought for Cooperative Autonomy. I take great pride, 97th amendment guaranteed that the cooperatives can't be interfered with by Constitution. They are now fundamental rights in Article 91 (c) or the latest 121st amendment. I can go on and on, the country is changing, but we need to change much faster.This is my very last appeal. We have a limited window of oppurtunity.. నేను చాలా గొప్ప ఆశావాదిని.




ఈ దేశంలో గత 20 ఏళ్లలో దేశంలోగానీ, ప్రపంచంలోగానీ, మన వ్యవస్థను గూర్చి విశ్వాసాన్ని నెలకొల్పటంలో కీలకమైన కృషి చేసినవాళ్లలో ఖచ్చితంగా నేనొకణ్ణి. ఎంతోమంది మంత్రులు, ప్రధానమంత్రులు నన్ను అడుగుతుంటారు, మీకు అన్నీ తెలుసు గదా, ఇంత ఆత్మవిశ్వాసం ఏంటండీ ఈ దేశభవిష్యత్తు పట్ల. ఏనాడూ నిరాశ మీకుండదేమిటి అని జెప్పని. కానీ ఈవేళ నేను చెబుతున్నాను, Time is of the essence. చైనా ఈవేళ వివిధ కారణాల వల్ల వాళ్ల ఆర్థిక వ్యవస్థను కొంత భాగాన్ని మనకు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఓ పక్కన ఒకే బిడ్డ కుటుంబంలో అనే విధానాన్ని ఒక 50 ఏళ్లు అనుసరించారు. అంచేత, చైనాలో పనిచేసే వయస్సువాళ్లు సంవత్సరానికి 40 లక్షలమంది తగ్గిపోతున్నారు. Time is of the essence రెండవది, Prosperity పెరగడం చేత wages పెరుగుతున్నాయి. They started with 2% of American wages. Today they have 25% of American wages. Naturalగా low end manufacture వగైరాకు వాళ్లు చేయడం కాంపిటీటివ్ కాదు. ఈ రెండు కారణాలుగా వాళ్లు వదులుకోవల్సి వస్తుంది. వచ్చే ఐదు, పదేళ్లలో ఈ మొత్తాన్నీ అందుకునే శక్తి భారతదేశానికి ఉంది. అంత పెద్ద స్థాయిలో. But only if you work hard for that. లేకపోతే, ఒక వియత్నాం, ఒక కాంబోడియా, ఒక థాయిలాండ్, ఒక మలేషియా, ఆఫ్రికాలో ఉన్న దేశాలు, లాటిన్ అమెరికా తలాకాస్తా తన్నుకు పోతాయి. 21st century also will lose, if you lose that, there is no possibility of creating in another China of manufacturinggiant in the world. One China has completely destroyed manufacturing in much of the world. There is not that much of demand in the future. This is the priceless ppurtunity and if we don't set our house in order quickly and we can't tell the rest of the world, sorry please, give us some time. No, the world will not wait for us. Historically we have not done badly as a democracy in these last 67 or 68years. Considering where we started we have done pretty well. ఉదాహరణకి, 1758లో జార్జి వాషింగ్టన్. అమెరికాలో ఆ జాతి నిర్మాత ఉన్నాడా అంటే, వాషింగ్టన్ పేరు చెప్పుకోవచ్చు. ఆయనొక్కడే కాకపోయినప్పటికీ కూడా. GeorgeWashington house of buzzes అని చెప్పి అని Virginia, మన రాష్ట్ర శాసనసభలాగా ఎమ్మెల్యే పదవికి ఎన్నికయ్యాడాయన. ఎట్లాగా, అందరికీ సారా పంచి ఎన్నికయ్యాడు. There is documentary evidence. Rum Punch అనే వాళ్లు. ఎన్ని

డ్రమ్ములు, ఎన్ని పీపాలు పంచాడు మొత్తం వివరాలు అన్నీ ఉన్నాయి.

అలాగే 1777లో declaration of declaration. James Madison, he along with Hamilton is the architect of the Constitution. Young man Madison wanted to be elected revolutionary. Assembly 76లో సమావేశమైంది. 77లో ఎన్నికలు జరిగినాయి. అదే వర్జీనియా స్టేట్ నుంచి. ఆయనిప్పుడు లోక్‌సత్తా లాగానో, నాలాగానో, నేను డబ్బులు ఇవ్వను, నేను తప్పులు చేయను అని గట్టిగా హఠం వేసుకుని కూర్చున్నాడు. జనం ఢాం అని ఓడించేశారు. No country is an exception. Democracy is a very complex and messy system. It takes time and years and generations to mature. There is no reason for despair and cynicism. We have done actually much better. We are much better today than we were 20, 30 years ago. I don't agree that India is much worse off today than it was before. It is not true. Our perceptions are varied. Our sensitivity has increased. The demands and systems have grown exponentially. But the things are not worst than what they were before. But things could be and ought to be much, much better than they are. There is a gulf between our expectations and our need, and the reality. That is the problem. Not that we are staying idle, stagnant. not that declining. And now the time is not on our side. Now we need a sense of urgency, desperation, coupled with wisdom, sensitivity, professional skill, committment, a love for posterity, and that ability to find a fine balanced individual rights and public good. Reconciliation of these conflicting interests That is what many distinguished Police officials, many public servants, many spear of in this country in politics, in bureaucracy, in armed forces, and in media, in civil society, in business.

**76లో సమావేశమైంది. 77లో ఎన్నికలు జరిగినాయి. అదే వర్జీనియా స్టేట్ నుంచి. ఆయనిప్పుడు లోక్‌సత్తాలాగానో, నాలాగానో, నేను డబ్బులు ఇవ్వను, నేను తప్పులు చేయను అని గట్టిగా హఠం వేసుకుని కూర్చున్నాడు. జనం ఢాం అని ఓడించేశారు.**

There are exceptional men and women even today. Men who make a stand tall.. as J Gilbert Holland said, Tall men, Sun-crowned, who live above the fog in public duty and in private thinking. There is no room for cynicism and despair, but there is a room for, there is desperate need for urgency. We have enough of collective knowledge. There are going to be some differences. They can easily reconcile them. If a group of wise men and women come together with their experience and wisdom, they can find rational answers reconciling these, because nobody is perfect. Each of us comes up with our own baggage, each of us has our own limited experience, we can share this, we can learn from others and we can see the best practices in our country and elsewhere and we can bring them all together and build something we can live with. The impossible best should not be the enemy of the possible good. A lot more good is possible in this country. I am not a praying man, but servantly hope. Within in next few years, we will set our house in order and in a variety of sectors, in a particular in creating instruments of rule of law and justice and in which Police reforms are vital and integral part. That we live with hope that during our life time these things will happen quickly and I hope you will be able to say after 10 years that we inherited this as a legacy. We solved these problems, now you the next generation, create your own problems and solve them but you will not have the past problems with the legacy.

***మౌనం వీడదాం, పోలీసు సంస్కరణల కోసం పోరాడదాం.***

◆

# ఆదాయం లేకపోవటమే రైతు సంక్షోభానికి మూలం



అసంబద్ధ రుణమాఫీలు, తాయిలాలు, ఎక్స్‌గ్రేషియాలు వంటి చిట్కాల చుట్టూ కాకుండా రైతులకు ఆదాయం చుట్టూ విధానాలుంటేనే వ్యవసాయ సంక్షోభం పరిష్కారమవుతుందని లోక్‌సత్తా తొలినుంచీ చేస్తున్న వాదన వాస్తవమని తాజాగా క్షేత్రస్థాయి అధ్యయనంలో వెల్లడైంది. లోక్‌సత్తా ఎజెండా అయిన అందుబాటులో నాణ్యమైన విద్య, వైద్యం, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి లేని సేవలు ఆచరణలోకి వచ్చి ఉంటే, రైతులు ఎలా తలెత్తుకుబతికేవారో కూడా తెలంగాణ వ్యవసాయశాఖ పరిశీలన తేటతెల్లం చేసింది. రైతుల ఆత్మహత్యలపై సాధారణంగా వ్యవసాయ శాఖ నిజనిర్ధారణ జరపదు. కానీ వివరాలివ్వాలని ఇటీవల హైకోర్టు ఆదేశించటంతో రంగంలోకి దిగింది. సంచాలకుల కార్యాలయంలోని ఉన్నతాధికారులతో బృందాలు ఏర్పాటు చేసి తెలంగాణలోని 9 జిల్లాలకు నిజ నిర్ధారణకు పంపింది. సెప్టెంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా ఎంతమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు? వారిలో పంటలు దెబ్బతినడం వల్లనే మరణించిన వారెందరు? ఆత్మహత్యలకు ప్రధాన కారణాలేమిటి? పంటల పరిస్థితి ఎలా ఉంది?... ఇలా పలు అంశాలపై ఈ బృందాలు వివరాలు సేకరించాయి. వాటిని క్రోడీకరించి ప్రభుత్వానికి, హైకోర్టుకి అందించేందుకు నివేదిక సిద్ధం చేస్తున్నాయి. గత నెలలో తెలంగాణలో మొత్తం 134 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వీరిలో 108 కుటుంబాల ఇళ్లకు వెళ్లి వాస్తవాలు తెలుసుకున్నారు. ఎక్కువమంది సన్న, చిన్నకారు రైతులే ప్రాణం తీసుకుంటున్నారు. వ్యవసాయం చేస్తున్న వారిలో అన్నివర్గాల వారు అప్పుల్లో చిక్కుకుని ప్రాణత్యాగం చేస్తున్నారని తేలింది.

తెలంగాణ వ్యవసాయ శాఖ అధ్యయన వివరాలివి:

తెలంగాణలో రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం ఆర్థిక ఇబ్బందులే.

కౌలురైతులను ఆదుకునే పథకాలు లేవు. వారికి బ్యాంకు రుణాలివ్వకపోవడంతో అధిక వడ్డీలకు ప్రైవేటు అప్పులు తెచ్చుకుని నష్టపోతున్నారు.


బోర్లు అధికంగా వేయడంతో ఎక్కువమంది అప్పుల పాలవుతున్నారు.

రుణమాఫీ పథకం కారణంగా బ్యాంకులు సరిగా పంటరుణాలు ఇవ్వడం లేదు.

రైతు కుటుంబాల్లో వైద్యం, విద్య ఖర్చులు బాగా అవుతున్నాయి. పిల్లల చదువులకు చేసిన అప్పులు తీర్చలేక కుటుంబ కలహాలు పెరుగుతున్నాయి.

ఆత్మహత్య చేసుకుంటున్న రైతుల్లో అత్యధికులు ఇంకా పనిచేయగలిగే శక్తి ఉన్నవారే. ◆

# అవినీతి/అభివృద్ధి ఆంధ్రప్రదేశ్



**2014** ఎన్నికలలో అమెరికా అధ్యక్ష ఎన్నికలను తలదన్నేలా పెట్టిన ఖర్చును దండుకునేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని పలువురు ప్రజాప్రతినిధులు రకరకాల మార్గాలలో కోట్లు దండుకుంటున్నట్లు, వీరిని చూసి అధికారులు కూడా అవినీతి స్థాయిని పెంచినట్టు జోరుగా వార్తలు వస్తున్నాయి. పోలవరం కాంట్రాక్టు పొందిన తన ఎంపీ రాయపాటి సాంబశివరావు కంపెనీ నుంచి ఎన్నికల ఖర్చుగా కోట్లాది రూపాయలు తీసుకోవటం వల్లే ఆ కంపెనీని కాపాడేందుకు పట్టిసీమ విన్యాసాలు, చైనా వంటి దేశాల నుంచి సబ్‌కాంట్రాక్టుకు అనుభవమున్న కంపెనీలను రప్పించటం వంటి పనుల్ని సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే పర్యవేక్షిస్తున్నారని గుసగుసలు షికార్లు చేస్తున్నాయి. ఇక ఓటుకు కోట్లు కేసు గురించి ప్రత్యేకించి వివరించనక్కర్లేదు. మరీ ఇంత అవినీతి ఉంటే ప్రతిపక్ష పార్టీతో సమానమైపోతామనే భయంతో చంద్రబాబు గుడ్‌గవర్నెన్స్ పేరుతో దిగువస్థాయి అవినీతిపై కొరడా ఝుళిపించటం ప్రారంభించారు. ప్రభుత్వ విభాగాల్లో అవినీతిని చూసి అనుభజ్ఞుడైన ముఖ్యమంత్రికి కూడా ఆశ్చర్యం కలుగుతోందట. అయితే అవినీతిపై గట్టిగా యుద్ధం చేస్తే తాను కూడా బోనులో నిలబడాలి కాబట్టి మందలింపులతో సరిపెట్టేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందించే రోజువారీ సేవలకు నిర్ణీత గడువుపెట్టి, ఆలస్యమైతే రోజుకు కనీసం రూ. 250 పరిహారాన్ని ప్రజలకు చెల్లించే ఏర్పాటు చేయాలన్న లోక్‌సత్తా 'సర్వీస్ గ్యారంటీ' చట్టాన్ని అమలు చేసే సాహసం చేయలేక సుపరిపాలన చట్టం అంటూ నానుస్తున్నారు. రాజకీయ నేతల అవినీతిపై పోరాటానికి ఏసీబీకి స్వయంప్రతిపత్తి, స్వతంత్ర ప్రాసిక్యూషన్ నియామకం వంటివేమీ లేకుండానే ప్రత్యేక కోర్టుల చట్టమంటూ పేలవమైన శాసనాన్ని తీసుకొచ్చారు. రాజధాని పేరుతో వ్యాపారం చేసి కళ్ల జిగేల్‌మనే అభివృద్ధిని చూపటం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా పారదర్శకతను పెంచటం, తాత్కాలిక తాయిలాలు అందించటం – ఇలాంటివి చేస్తే ఉన్నతస్థాయి అవినీతి గురించి ప్రజలు పట్టించుకోరని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తున్నట్టు కనిపిస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి పెరిగిపోయిందని తాజాగా ఓ అధికారిక సర్వే కూడా స్పష్టంచేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైనట్టు రాష్ట్ర ప్రణాళికా శాఖ తెలిపింది. అవినీతితోపాటు పలు సమస్యలు 'మామూలే' అనే రీతిలో ప్రజలను పీడిస్తున్నట్టు సర్వేలో తేలింది. రాష్ట్రంలో అవినీతి పెరిగినట్టు 75శాతం మంది అభిప్రాయపడ్డారు. 'అసెస్‌మెంట్ అండ్ వే ఫార్వర్డ్' పేరుతో సర్వే వివరాలను పుస్తకరూపంలో వెలువరించారు. తాగునీటి సరఫరా, రోడ్లు, ఇళ్ల నిర్మాణం, జీవనోపాధి, విద్యుత్ సరఫరా, ఆధార్, అవినీతి వంటి అంశాలపై సర్వే నిర్వహించారు. అయితే ఎన్నికల సమయంలో తెలుగుదేశం తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన రైతులకు, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ, యువతకు ఉపాధి, ఉద్యోగాలు వంటి అంశాలను సర్వే నుంచి మినహాయించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఎంపికచేసిన 802 గ్రామాల్లో 18,000 మందితో ఈ సర్వే నిర్వహించారు. ◆

# అంకెల గారడీలా అక్షరాస్యత, విద్యావ్యవస్థలో సమూల మార్పులతోనే పేదరిక నిర్మూలన: జేపీ



**ఒక సంస్థ 74 దేశాల మధ్య జరిపిన ప్రామాణిక సర్వేలో మనదేశం 73వ స్థానంలో ఉండటం శోచనీయమన్నారు. తమ పిల్లలు ఏస్థాయిలో చదువు నేర్చుకుంటున్నారో తల్లిదండ్రులు తెలుసుకోవాలన్నారు. మంచి ప్రమాణాలతో కూడిన విద్య వల్ల కులం విషపు నీడలు పోతాయన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు తేడా గురించి కాకుండా అందరికీ నాణ్యమైన విద్య గురించి చర్చ జరగాలన్నారు. పోలియో వ్యాధి నిర్మూలనకు రోటరీ క్లబ్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా జేపీ ప్రశంసించారు.**

ప్రస్తుత విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు రావాలని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా౹౹ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. పట్టణంలోని ఆనందగజపతి ఆడిటోరియంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యారంగంపై జరిగిన కార్యక్రమంలో జేపీ మాట్లాడుతూ, ప్రతి చోటా అవినీతి రాజ్యమేలుతున్న ఈరోజుల్లో అవినీతి అంటని వర్గం ఉపాధ్యాయులని అన్నారు. తమ పిల్లల చదువుల కోసం నిరుపేదలు శక్తికి మించి ఖర్చు చేస్తున్నారని అన్నారు. విద్య వల్ల సమాజాభివృద్ధితోపాటు బీదరికం కూడా పోతుందన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా విద్య వల్ల బీదరికం పోతోంది తప్ప బీదరికం పోయాక విద్య రాలేదని అన్నారు. అక్షరాస్యతకు సంబంధించి విద్యాశాఖ అధికారులు అంకెల గారడీని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బిల్లుల చెల్లింపులు, కాంట్రాక్టర్లకు కేటాయింపులతో కాలక్షేపం చేస్తున్నారే తప్ప నిజమైన అక్షరాస్యత సాధనపై వెనకంజలోనే ఉన్నామన్నారు. విద్యారంగంలో ప్రభుత్వ విధానాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, విద్యాహక్కు చట్టాన్ని అమలుచేస్తున్నా ఫలితాలు దిగజారుతున్నాయని అన్నారు. ఒక సంస్థ 74 దేశాల మధ్య జరిపిన ప్రామాణిక సర్వేలో మనదేశం 73వ స్థానంలో ఉండటం శోచనీయమన్నారు. తమ పిల్లలు ఏస్థాయిలో చదువు నేర్చుకుంటున్నారో తల్లిదండ్రులు తెలుసుకోవాలన్నారు. మంచి ప్రమాణాలతో కూడిన విద్య వల్ల కులం విషపు నీడలు పోతాయన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు తేడా గురించి కాకుండా అందరికీ నాణ్యమైన విద్య గురించి చర్చ జరగాలన్నారు. పోలియో వ్యాధి నిర్మూలనకు రోటరీ క్లబ్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా జేపీ ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ ఎంఎం నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుండటం బాధాకరమన్నారు. సదస్సులో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు డా౹౹ ఎం.పద్మకుమారి, డా౹౹ ఎం. వెంకటేశ్వరరావు, మండా రవికిశోర్, కె. రవి, ఆర్‌కె జైన్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ◆

# జిందాల్ బాధితులకు అండగా ఉంటా

జిందాల్ అలూమినా కర్మాగారం భూసేకరణ బాధితులకు అండగా ఉంటానని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ స్పష్టంచేశారు. ఎస్.కోట మండలం బిడ్డవార పంచాయతీ అమ్మపాలెంలో జిందాల్ బాధితులతో జేపీ సమావేశమయ్యారు. రైతులకు అందాల్సిన పరిహారాన్ని బినామీలు కాజేశారని బైటపెట్టి పార్టీపరంగా లోక్‌సత్తా ఏడేళ్లుగా పోరాటం చేసి విజయం సాధించిందన్నారు. బాధితులకు పరిహారం చెల్లించటంతోపాటు దోషులకు కఠినశిక్షలు విధించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకి తాము వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో రైతుల్ని మోసం చేస్తే సహించబోమని అన్నారు. 2008లో సేకరించిన భూముల్లో ఇప్పటికీ పునాదులైనా తీయలేదని, జిందాల్ యాజమాన్యం ప్రకటించిన విధంగా ఉద్యోగావకాశాలను కల్పించకపోవటంతోపాటు రైతులకు వాటా ధనం కూడా అందలేదన్నారు. పరిశ్రమ వస్తే జీవితాలు బాగుపడతాయనే ఉద్దేశంతో భూములు ఇచ్చిన రైతులు కూలీల్లాగా మారారని, వారు తమ భూములను శాంతియుతంగా సాగుచేసుకునే అవకాశం కల్పించాలని అన్నారు. భూములు కోల్పోయి, భుక్తి లేక, ఫ్యాక్టరీ రాక, ఉపాధి అవకాశాలు లేక అల్లాడుతున్న జిందాల్ బాధిత రైతులు భూముల్ని దున్నుకోవటమే న్యాయమన్నారు. పోలీసులు, ఉన్నతాధికారులు యాజమాన్యానికి వత్తాసు పలకకుండా అర్హులైన పేదలకు, రైతులకు న్యాయం చేయాలన్నారు. బాధితులు కూడా మౌనం వీడి తమ హక్కుల కోసం పోరాటం ప్రారంభిస్తే ప్రభుత్వంలో చలనం వస్తుందన్నారు. ఇక్కడ వేరే పరిశ్రమను నెలకొల్పి బాధితులకు న్యాయం చేస్తారా లేదా పరిహారం సహా వారి భూముల్ని తిరిగి ఇచ్చేస్తారా అని వాస్తవ పరిస్థితిని వివరిస్తూ నెలరోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి లేఖ రాసినా ఇంతవరకూ ఎటువంటి సమాధానం లేదన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు. సమావేశంలో ఎంపీటీసీ భీశెట్టి అరుణ, టి.సాంబరాజు, లోక్‌సత్తా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి హైమా ప్రవీణ్, మండల కన్వీనర్ కాంద్రేగుల ప్రసాద్, రామలక్ష్మి, రామేశ్వరరావు, ఎంఎస్ఎన్ మూర్తి, శ్రీదేవి, ఎ.శంకరరావు, యు.వి జాన్సన్, నారాయణరావు, కె.సునీల్ కుమార్, నాగార్జున తదితర నాయకులు పాల్గన్నారు. ◆

# లోక్‌సత్తా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాజకీయాలలో సమూల మార్పు కోసం పోరాడుతున్న లోక్‌సత్తా పార్టీ ద్వారా మాత్రమే బంగారు తెలంగాణ సాధ్యమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా॥ పాండురంగారావు అన్నారు. లోక్‌సత్తా పార్టీ 9వ వార్షికోత్సవం సందర్భంగా అక్టోబర్ 2, 2015న ఆయన హైదరాబాద్ మారేడుపల్లిలోని పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం వద్ద పార్టీ జెండాను, జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిలకు జన్మదినోత్సవ నివాళులర్పించారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచిపోయినా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఇప్పటికీ సాకారం కాలేదని ఈ సందర్భంగా అన్నారు. బంగారు తెలంగాణ నినాదానికే పరిమితమైందని, రైతుల పరిస్థితి దయనీయంగా ఉన్నా వ్యవసాయాన్ని బాగుచేసే విధానాలను పాలకులు చేపట్టటం లేదన్నారు. కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గారావు, గంగా భవాని, కార్యదర్శులు వంశీకృష్ణ, దేవీప్రసాద్, నిఖిల్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దోసపాటి రాము, ప్రధాన కార్యదర్శి బంతు సాంబిరెడ్డి, నాగమణి తదితరులు పాల్గొన్నారు. ◆

## ప్రభుత్వాల వైఫల్యంతోనే పెరుగుతున్న వికలాంగులు: జేపీ
## మేనరికం వివాహాలపై పునరాలోచించుకోవాలని యువతకు సూచన



ప్రభుత్వాలు చేయాల్సిన పనుల్ని చేయకపోవటం వల్లే స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి సేవలు అందించాల్సి వస్తోందని డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ప్రభుత్వాల వైఫల్యం కారణంగానే వికలాంగులు పెరుగుతున్నారన్నారు. విజయనగరం జిల్లా మంగళపాలెంలోని గురుదేవ ఛారిటబుల్ ట్రస్టును సందర్శించిన ఆయన సందర్శించారు. ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జేపీ మాట్లాడుతూ, కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే అంగవైకల్యాన్ని నివారించవచ్చు, ఎదుర్కోవచ్చు అన్నారు. గర్భంలో పిండం పెరిగే సమయంలో వ్యాక్సిన్ వేయటం వల్ల వైకల్యాన్ని నిరోధించవచ్చన్నారు. మేనరిక వివాహాలపై సరైన అవగాహన లేకపోవటం వల్ల అంగవైకల్యం, బుద్ధిమాంద్యం కలిగిన వారు పడుతున్నారని, ఇలాంటి పెళ్లిళ్లపై యువత పునరాలోచించుకోవాలని పిలుపునిచ్చారు. జైపూర్ సాంకేతిక పరిజ్ఞానంతో ఇక్కడ కృత్రిమ అవయవాలను తయారుచేయటం అభినందనీయమన్నారు. విశాఖ జిల్లాలో తాను సబ్‌కలెక్టర్‌గా పనిచేసే సమయంలో జైపూర్ సాంకేతిక పరిజ్ఞానంతో కృత్రిమ అవయవాల తయారీని రాష్ట్రంలో అమలుచేయాలని ప్రయత్నించానని, అప్పట్లో తాను కన్న కల మంగళపాలెంలో అమలు చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గురుదేవ వంటి స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే విరాళాలకు పూర్తి పన్ను రాయితీల్ని ఇవ్వాలన్నారు. దేశంలో కుప్పలుతెప్పలుగా ఇంజినీరింగ్ కళాశాలలు పుట్టుకొస్తున్నా పట్టభద్రుల్లో నైపుణ్యం కనిపించటం లేదన్నారు. డిగ్రీలు ముఖ్యంకాదని, నైపుణ్యం ఉండాలని అన్నారు. అనంతరం కొంతమంది వికలాంగులకి ట్రస్టు తరుపున కృత్రిమ అవయవాలను జేపీ అందజేశారు. కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు అయితంశెట్టి శ్రీనివాసరావు, దొడ్డి నాగార్జున, గురుదేవ ప్రతినిధి ఓరుగంటి సుబ్రమణ్యం, మంగళంపాలెం ఊరుపెద్ద కోరుబిల్లి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయతకు సరైన నిర్వచనమిచ్చిన కలాం అందరికీ ఆదర్శం: జేపీ


కలాం విగ్రహం ఆవిష్కరణ తరువాత మాట్లాడుతున్న జయప్రకాష్‌నారాయణ

హిందూ, ముస్లిం అని కాకుండా జాతీయతకు సరైన నిర్వచనం డా॥ ఏపీజే అబ్దుల్ కలాం అని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ నివాళులర్పించారు. కలాం జయంతి సందర్భంగా విజయనగరం జమ్మూ కూడలి వద్ద స్పార్క్ సొసైటీ ఏర్పాటు చేసిన కలాం విగ్రహాన్ని జేపీ ఆవిష్కరించారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన గొప్ప మనిషి కలాం అని, దేశ ప్రజలంతా ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జేపీ అన్నారు. కార్యక్రమంలో భవానీ, నాలుగెస్సలరాజు, లక్ష్మీ, డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ పద్మ, ఆదినారాయణ, ఎర్నాయుడు, గౌరీప్రసాద్, మేకా కాశీవిశ్వేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమైనది న్యాయవ్యవస్థ. రిజర్వేషన్లు, రామమందిరం - బాబ్రీమసీదు వివాదం, రాష్ట్రాల మధ్య సమస్యలు, ప్రజల హక్కులు ఇలా ఏ కీలక సమస్యలోనైనా న్యాయవ్యవస్థ తీర్పే ఆమోదయోగ్య పరిష్కారం. ఇలాంటి న్యాయవ్యవస్థలో అవినీతి, అసమర్థత లేకుండా చేసేందుకు సంస్కరణల్లో భాగంగా ఉన్నత న్యాయమూర్తుల నియామకానికి లోక్‌సత్తా సుమారు 14 ఏళ్ళ క్రితం జ్యుడిషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్ ఏర్పాటుని ప్రతిపాదించింది. స్వతంత్ర భారతదేశంలోనే సుప్రసిద్ధులైన ముగ్గురు న్యాయమూర్తులు - సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ ఎం.ఎన్. వెంకటాచెలయ్య, జస్టిస్ జె.ఎస్.వర్మ, న్యాయమూర్తి జస్టిస్ వి.ఆర్. కృష్ణయ్యర్‌తో లోక్‌సత్తా ఒక కమిటీని ఏర్పాటు చేసి బిల్లును రూపొందించింది. అధికార పక్షం, ప్రతిపక్షం తేడా లేకుండా ఈ బిల్లు ఆమోదం కోసం అన్ని పార్టీలనూ ఒక తాటి మీదకు తెచ్చింది. దీంతో, జాతీయ జ్యుడిషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్ (ఎన్‌జేఏసీ) ఏర్పాటుకు 99వ రాజ్యాంగ సవరణను పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. 16 రాష్ట్రాల అసెంబ్లీలు స్వల్ప వ్యవధిలోనే ఈ సవరణను ధృవీకరించాయి. అయితే, న్యాయమూర్తులను న్యాయమూర్తులే నియమించుకునే కొల్లీజియం విధానాన్ని మార్చి ప్రజాస్వామ్యబద్ధంగా, జవాబుదారీతనంతో నియమకాలు చేయాలని ఏర్పాటైన ఎన్‌జేఏసీపై అభ్యంతరాల మీద సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. ఒకవేళ పాతపద్ధతిలో న్యాయమూర్తులను న్యాయమూర్తులే నియమించుకోవాల్సిందే అని సుప్రీంకోర్టులో తీర్పు వస్తే, పార్లమెంటు సభ్యులంతా పార్టీలకతీతంగా సంఘటితమై రాజ్యాంగాన్ని, పార్లమెంటు సార్వభౌమాధికారాన్ని, అన్ని వ్యవస్థల ప్రజాస్వామ్యబద్ధతను పరిరక్షించాలని లోక్‌సత్తా వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ ఎంపీలకు, అన్ని ప్రధాన పార్టీల అధ్యక్షులకూ లేఖ రాశారు. భారత ప్రజాస్వామ్య పరిణతికి ఎన్‌జేఏసీ ఆవశ్యకతను సమగ్రంగా వివరించే ఈ బ్యాక్‌గ్రౌండ్ సమాచారం పుస్తకాన్ని కూడా పార్లమెంటేరియన్లకు పంపారు.




http://ekcenter.fdrindia.org/sites/default/files/AdvocacyPapers/NJAC%20Letter.pdf, Material.pdf

Posting Date 22-10-2015

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2013-15 Published on October 16th 2015



# జిందాల్ బాధితులకు అండగా ఉంటా: జేపీ

విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం బొడ్డవార పంచాయతీ అమ్మపాలెంలో జిందాల్ భూసేకరణ బాధితులతో మాట్లాడుతున్న జేపీ, లోక్‌సత్తా నేతలు హైమా ప్రవీణ్, కాండ్రేగుల ప్రసాద్, రామలక్ష్మి, రామేశ్వరరావు, ఎంఎస్ఎన్ మూర్తి, శ్రీదేవి, ఎ. శంకరరావు, యు.వి. జాన్సన్, నారాయణరావు, కె. సునీల్ కుమార్, నాగార్జున తదితరులు

| Book-Post<br>PRINTED MATTER<br><br>If not delivered please return to:<br><br>Lok Satta Times<br>Tulips Apartment,<br>6-3-655, Flat.No. 407,<br>Behind Civil Supplies Office,<br>Somajiguda<br>Hyderabad- 500082 | To, |
|---|---|

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad